తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460

ఎడిటర్ : గడ్డం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

సోమవారం

18 నవంబర్2024

సంపుటి : 02

సంచిక : 155

పేజీలు : 12

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna

## మిస్ యూనివర్స్ గా డెన్మార్క్ బ్యూటీ విక్టోరియా థెల్విగ్




(తరంగాలు)హైదరాబాద్

డెన్మార్క్ అందాల భామ విక్టోరియా కెజార్ హెల్వింగ్ మిస్ యూనివర్స్-2024 కిరీటం క్రైవసం చేసుకుంది. ఈ డెన్మార్క్ బ్యూటీ వయసు 21 సంవత్సరాలు. అంతర్జాతీయ అందాల పోటీల్లో డెన్మార్క్ దేశానికి ఇదే తొలి టైటిల్ కావడం విశేషం. ఈ ఏడాది విశ్వసుందరిగా నిలిచిన విక్టోరియా థెల్విగ్ కు గతేడాది మిస్ యూనివర్స్ గా గెలిచిన షెన్నిస్ పలాసియస్ (నికరాగువా) కిరీటధారణ చేసింది. ఈ మిస్ యూనివర్స్ పోటీల్లో ఫస్ట్ రన్నరప్ గా మెక్సికో సుందరి మరియా ఫెర్నాండా బెల్ ట్రాన్, సెకండ్ రన్నరప్ గా నైజీరియా ముద్దుగుమ్మ

-మిగతా 3 లో

## ఈవీలకు బంపర్ ఆఫర్

- పాలసీ ప్రకటించిన రవాణామంత్రి పొన్నం

(తరంగాలు)-హైదరాబాద్

ఎలక్ట్రిక్ వాహనాలకు (ఈవీ) పలు ప్రోత్సాహకాలు ప్రకటిస్తూ రాష్ట్ర ప్రభుత్వం విధాన నిర్ణయం తీసుకుంది. ఆదివారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆ వివరాలను తెలిపారు. ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలు. ఫోర్ వీలర్స్, ఎలక్ట్రిక్ కమర్షియల్ వాహనాలు, ట్రై గూడ్స్ వాహనాలకు ఎలాంటి ట్యాక్స్‌లు ఉండబోవని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన ఈ నూతన ఎలక్ట్రిక్ వెహికల్ పాలసీ 2026 డిసెంబర్ 31 వరకు అమల్లో

-మిగతా 3 లో





## హైపర్‌సోనిక్ క్షిపణి పరీక్ష సక్సెస్

- భారత్ అమ్ములపొదిలో మరో మిస్సైల్
- శబ్దం కంటే ఐదు రెట్ల వేగంతో ప్రయాణం
- స్వదేశీ పరిజ్ఞానంతోనే అభివృద్ధి
- అనేక పేలోడ్లను తరలించే సామర్థ్యం

(తరంగాలు) భువనేశ్వర్

భారత్ తన తొలి దూర శ్రేణి హైపర్‌సోనిక్ క్షిపణిని ఒడిషా తీరం నుండి ఆదివారం విజయవంతంగా పరీక్షించింది. భారత

-మిగతా 3 లో

# బీఆర్ఎస్‌కు ప్రొటెక్టర్‌గా బీజేపీ

- 24 గంటల నిద్రతో ఏం తెలుసుకున్నారో చెప్పాలి
- సబర్మతి రివర్ ఫ్రంట్‌కు లేని అభ్యంతరం మూసీకి ఎందుకు?
- రెండు పార్టీలు పరస్పరం సహకరించుకుంటున్నాయి
- డీపీఆర్ వచ్చేంతవరకు కూడా ఓపిక పట్టరా?
- టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్

(తరంగాలు)-హైదరాబాద్

కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ఆ పార్టీకి చెందిన నేతలు మూసీ నిద్ర పేరిట పెద్ద డ్రామా చేశారని టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ విమర్శించారు. మూసీ నిద్ర అంటే ప్రజల సమస్యలు తెలుసుకోవడం, వాటికి పరిష్కారం

-మిగతా 3 లో

మూసీ నిద్ర అంటే ఇదేనా?





## వరిసాగుపై బీఆర్ఎస్‌ది తప్పుడు ప్రచారం

- కాళేశ్వరం లేకున్నా రైతులు పంటలు పండించారు

హైదరాబాద్ (తరంగాలు)

కాళేశ్వరం వల్లే తెలంగాణలో వరి సాగు పెరిగిందన్న బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం పటాపంచలైందని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు. కాళేశ్వరంలో భాగమైన మేడిగడ్డ కుంగి, నీటిని నిల్వ చేసే పరిస్థితి లేకపోయినా, ఎన్డీఎస్ఏ సూచన మేరకు అన్నారం, సుందిళ్లలో నీటిని నిల్వ

-మిగతా 3 లో



## ప్రధాని మోడీకి నైజీరియా అత్యున్నత పురస్కారం..

నైజీరియా (తరంగాలు)

భారత ప్రధాని మోడీకి నైజీరియా ప్రభుత్వం తమ దేశ అత్యున్నత పురస్కారాన్ని ప్రకటించింది. 'ది ఆర్డర్ ఆఫ్ ది నైజర్' గ్రాండ్ కమాండర్‌ను ఆయనకు ఇవ్వనున్నది. 1969లో క్వీన్ ఎలిజబెత్‌కు నైజీరియా ఈ అవార్డును

-మిగతా 3 లో



## సచివాలయంలో భారీ మార్పులు

వాస్తు కోసమే అంటూ ప్రచారం

హైదరాబాద్

తెలంగాణ సచివాలయం ప్రధాన గేట్లతో పాటు రోడ్లలో కీలక మార్పులు చేస్తున్నారు. ఆదివారం తూర్పు వైపు ఉన్న బాహుబలి గేటుగా పిలిచే ప్రధాన ద్వారాన్ని పూర్తిగా తొలగించారు. తూర్పు వైపు లుంబనీ పార్క్ ఎదురుగా ఉన్న ఈ గేటు నుంచే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రాకపోకలు సాగించేవారు. ఆ గేటు నుంచి సచివాలయం లోపల ప్రధాన ద్వారం వరకు వాహనాల రాకను కొంతకాలంగా నిలిపివేశారు. అక్కడే తెలంగాణ తల్లి విగ్రహంతో పాటు చుట్టూ లాన్, ఫౌంటెయిన్లు ఏర్పాటు చేస్తున్నారు. ఈశాన్యం వైపు మరో గేటు నిర్మిస్తున్నారు. ఇందుకోసం ఇనుప గ్రిల్స్‌ను తీసేశారు. సచివాలయానికి ప్రస్తుతం

-మిగతా 3 లో

## మరోసారి భగ్గుమన్న

# మణిపూర్

- సిఎం, మంత్రులు, ఎమ్మెల్యేల నివాసాలపై దాడులు
- ఆస్తులు ధ్వంసం వాహనాలకు నిప్పు
- నిరవధిక కర్ఫ్యూ ఇంటర్నెట్ సేవల నిలిపివేత
- బిజెపికి ఎన్‌పిపి మద్దతు ఉపసంహరణ

(తరంగాలు) ఇంఫాల్

మణిపూర్‌లో దాదాపు పద్దెనిమిది మాసాల నుంచి కొనసాగుతున్న హింసాకాండకు ముగింపు కనుచూపు మేరలో కానరావడం లేదు. రాష్ట్రం తాజాగా మరోసారి హింస పెద్దయెత్తున చెలరేగింది. ఆందోళనకారులు వీధుల్లోకి వచ్చి విధ్వంసానికి పాల్పడ్డారు. ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ సహా పలువురు

-మిగతా 3 లో



## పారదర్శకంగా ఉద్యోగాల భర్తీ

మాయగాళ్ల మాటలు నమ్మి మోసపోకండి

నిరుద్యోగులకు మంత్రి దామోదర రాజనర్సింహ సూచన

హైదరాబాద్

వైద్యారోగ్యశాఖలో ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పే వారి మాటలు నమ్మి మోసపోవద్దని ఆ శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ నిరుద్యోగులకు సూచించారు.

-మిగతా 3 లో



# సినీనటి కస్తూరికి రిమాండ్

పుళల్ కేంద్ర కారాగారానికి తరలింపు



(తరంగాలు)తమిళనాడు

తమిళనాడులో స్థిరపడ్డ తెలుగువారిపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన కేసుకు సంబంధించి.. సినీ నటి కస్తూరిని పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి విదితమే. తాజాగా ఈ కేసు విచారించిన ఎగ్మోర్ మెట్రోపాలిటన్ న్యాయస్థానం 12 రోజుల పాటు ఆమెకు రిమాండ్ విధించింది. దీంతో పోలీసులు ఆమెను పుళల్ కేంద్ర కారాగారానికి తరలించారు. ఈ నెల 29 వరకు ఆమె రిమాండ్‌లో ఉండనున్నారు. నవంబర్ 3న చెన్నైలోని బ్రాహ్మణ సమాజ సమ్మేళనం కార్యక్రమంలో పాల్గొన్న కస్తూరి.. తమిళనాడులో ఉంటున్న తెలుగు ప్రజలు 300 ఏండ్ల క్రితం తమిళ రాజుల భార్యలకు సేవలు చేయడానికి వచ్చారని, కానీ ఇప్పుడు ఆ తెలుగోళ్లే తమిళ వాళ్లమని చెప్పుకుంటూ చలామణీ అవుతున్నారని వ్యాఖ్యలు చేశారు. ఈ కామెంట్స్ పెను దుమారం రేపాయి.

# ఎంపీల అనర్హతపై కొత్త చట్టానికి కేంద్రం యోచన



(తరంగాలు) న్యూఢిల్లీ: లాభాదాయక పదవిని కలిగి ఉన్న ఎంపీల అనర్హత విషయంలో 65 ఏండ్ల కిందటి చట్టాన్ని రద్దు చేయాలని కేంద్రం చూస్తున్నది. దీని స్థానంలో ప్రస్తుత అవసరాలకు సరిపోయేలా ఒక కొత్త చట్టాన్ని తీసుకురావాలని యత్నిస్తున్నది. ఎంపీలను అనర్హులుగా ప్రకటించటానికి 'లాభాదాయక పదవి (ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్' ఒక కారణంగా ఉండేది. అయితే, ఇప్పుడు కేంద్రం మార్పులకు శ్రీకారం చుట్టినట్టు తెలుస్తున్నది. కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖకు చెందిన లెజిస్లేటీవ్ విభాగం ఈ మేరకు 'పార్లమెంటు (ప్రివెన్షన్ ఆఫ్ డిస్క్వాలిఫికేషన్) బిల్లు, 2024' ను రూపొందించింది. 16వ లోక్‌సభలో ఎంపీ కల్రాజ్ మిశ్రా నేతృత్వంలో 'లాభాదాయక పదవులపై జాయింట్ కమిటీ (జీసీఓపీ)' సిఫారసుల మేరకు దీనిని తయారు చేసింది.

# డెంగ్యూతో 400 మందికి పైగా మృతి ..

పరిస్థితి ఆందోళనకరం



(తరంగాలు) ఢాకా :

గత కొంతకాలంగా డెంగ్యూని నియంత్రించేందుకు బంగ్లాదేశ్ పోరాడుతోంది. పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, సుదీర్ఘకాలం కొనసాగుతున్న వర్షాకాలం అంటువ్యాధుల పెరుగుదలకు కారణమౌతోంది. ఇప్పటివరకు 400 మందికి పైగా మరణించారు. ముఖ్యంగా పట్టణప్రాంతాల్లోని ఆస్పత్రులు రోగులతో కిక్కిరిసిపోతున్నాయి. ఈ ఏడాది సంబంధిత సమస్యలతో 407 మరణించగా, దేశవ్యాప్తంగా 78,595 మంది ఆస్పత్రుల్లో చేరినట్టు అధికారిక నివేదిక పేర్కొంది. నవంబర్ మధ్యనాటికి 4.173 మంది రోగులు చికిత్స పొందుతుండగా, వారిలో 1,835 మంది రాజధాని ఢాకాలోని ఆస్పత్రుల్లోనే ఉన్నారు. 2,338 మంది ఇతర ప్రాంతాల్లోని ఆస్పత్రుల్లో ఉన్నారు. "అక్టోబర్‌లో కూడా రుతుపవనాల తరహా వర్షపాతాన్ని చూస్తున్నాము. ఇది అసాధారణమైన పరిస్థితి" అని జహంగీర్‌నగర్ యూనివర్సిటీలోని జువాలజీ ప్రొఫెసర్ కబీరుల్ బషర్ పేర్కొన్నారు. వాతావరణ మార్పుల కారణంగా దోమల ఉధృతి అధికమైందని, వ్యాధి వ్యాప్తికి కారణమౌతున్నాయని అన్నారు. దేశవ్యాప్తంగా వ్యాధి పర్యవేక్షణకు, నియంత్రణకు తగిన చర్యలుచేపట్టాలని చెప్పారు. వ్యాధిని ముందుగానే గుర్తించగలిగితే డెంగ్యూ మరణాలను 1శాతం కంటే తక్కువకు తగ్గించవచ్చని సీనియర్ వైద్యులు పేర్కొన్నారు.డెంగ్యూ నియంత్రణకు ముందస్తు రోగ నిర్ధారణ, నివారణ కీలకమని అన్నారు. గతేడాది 1,705 మరణాలు నమోదుకాగా, 3,21,000 కంటే ఎక్కువ వ్యాధి కేసులు నమోదయ్యాయని అన్నారు. ఇప్పటికే వేలాది మంది బాధితులకు చికిత్స చేస్తున్నందున, వ్యాధివ్యాప్తి, పెరుగుదల తీవ్ర సంక్షోభంలో ఉన్న దేశ ఆరోగ్య వ్యవస్థను దెబ్బతీస్తున్నాయని అన్నారు.

# ఘన వ్యర్థాల నిర్వహణకు 2016 నిబంధనలు అమలు చేయాల్సిందే

-సుప్రీంకోర్టు




**(తరంగాలు)న్యూఢిల్లీ:** దేశ రాజధాని ఢిల్లీలో ఘన వ్యర్థాల నిర్వహణపై సుప్రీంకోర్టు అసంతప్తి వ్యక్తం చేసింది. సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ రూల్స్-2016 అమలులో ప్రభుత్వ ఏజెన్సీలన్నీ విఫలమయ్యాయంటూ ఆగ్రహం వ్యక్తం చేసింది. స్టేక్ హొల్డర్లందరితో సమావేశం ఏర్పాటు చేసి ఈ అంశంపై చర్చించాలని సీఎస్‌ను సుప్రీంకోర్టు ఆదేశించింది. ఢిల్లీలో 2016 నాటి నిబంధనలు సక్రమంగా అమలు చేయడం కీలకమని చెప్పింది. జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ అగస్టీన్ జార్జ్ మసీ ధర్మాసనం ఈ నెల 11న జారీ చేసిన ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. అధికారులంతారూ సమస్య పరిష్కారంపై ఏకతాటిపైకి రాలేదని.. 2016 నాటి ఆదేశాల అమలుకు సంబంధించి గడువును చెప్పకపోతే.. తామే కఠినమైన ఆదేశాలు జారీ చేయాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. నిబంధనలకు అనుగుణంగా కోర్టుకు నివేదిక సమర్పించాలని స్టేక్ హొల్డర్లను కోర్టు ఆదేశించింది. సమావేశం ఏర్పాటు చేసి అభిప్రాయాలను చెప్పేందుకు డిసెంబర్ 13 వరకు గడువు విధించింది. ఇతర కేసుల్లో మాదిరిగానే నిబంధనలు కాగితాలకే పరిమితమయ్యాయని పేర్కొంది.

ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లో నిబంధనలు అమలు చేయడంలో విఫలమైతే దేశంలోని ఇతర నగరాల్లో ఏం జరుగుతుందో ఊహించవచ్చని చెప్పింది. ఈ అంశంపై విచారణను డిసెంబర్ 16వ తేదీకి వాయిదా వేసింది. ఢిల్లీ, ఎన్‌సీఆర్ ప్రాంతంలో కాలుష్యంపై సుప్రీంకోర్టులో విచారణ జరుగుతున్నది. ఈ సందరంగా ఢిల్లీ ఎన్‌సీఆర్‌లో ఘన వ్యర్థాల నిర్వహణ అంశం ప్రస్తావనకు వచ్చింది. 2026 నాటికి దేశ రాజధానిలో ప్రతిరోజూ ఉత్పత్తి అయ్యే 11,000 టన్నుల ఘన వ్యర్థాలను ప్రాసెస్ చేసే సామర్థ్యాన్ని మించిపోతుందని ఢిల్లీ ఎండీసీ అక్టోబర్ 18న సుప్రీంకోర్టుకు తెలిపింది. జూలై 26న దేశ రాజధానిలో సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ నిబంధనలను సరిగ్గా అమలు చేయడంపై సుప్రీంకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. ఢిల్లీలో ప్రతిరోజూ 3వేల టన్నులకు పైగా ఘన వ్యర్థాలు శుద్ధి కాకుండా మిగిలిపోతున్నాయని.. ఇది ప్రజారోగ్యంపై దుష్ప్రభావాలు చూపుతుందని పేర్కొంది. దేశ రాజధానిలో రోజుకు 11,000 టన్నులకు పైగా ఘన వ్యర్థాలు ఉత్పత్తి అవుతుండగా, ప్రాసెసింగ్ ప్లాంట్ల రోజువారీ సామర్థ్యం 8,073 టన్నులు ఉందంటూ సుప్రీం కోర్టు ఎండీని మందలించింది.

# యూనివర్సిటీల్లో ముగిసిన పీజీ ప్రవేశాలు

- గణనీయంగా పెరిగిన గర్ల్స్ ప్రవేశాలు
- అందరి చూపు ఓయూ వైపే
- 8 యూనివర్సిటీల్లో సగం సీట్లే ప్రవేశాలు..



ఓయూ(తరంగాలు)

ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన కామన్ పోస్టు గ్రాడ్యుయేషన్ ఎంట్రెన్స్ టెస్ట్ (సీపీజీఈటీ-2024), అడ్మిషన్స్ ప్రక్రియ ఇటీవలే ముగిసింది. రాష్ట్రంలోని ఉస్మానియా విశ్వవిద్యాలయం, తెలంగాణ విశ్వవిద్యాలయం, పాలమూరు, కాకతీయ, శాతవాహన, చాకలి ఐలమ్మ, మహాత్మాగాంధీ, తెలంగాణ విశ్వవిద్యాలయాల్లో మొత్తం 45 పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు అడ్మిషన్లు నిర్వహించారు. కాగా, ఈ 8 యూనివర్సిటీల్లో మొత్తం 47,722 సీట్లు ఉండగా వాటిలో 21,170 సీట్లు మాత్రమే ప్రవేశాలు తీసుకున్నారు.

మరో 23 వేల పీజీ సీట్లు ఖాళీగా ఉన్నాయి. అడ్మిషన్స్ పొందిన వారిలో 15,712 మంది అమ్మాయిలు, 5,458 మంది అబ్బాయిలు ఉన్నారు. గత ఐదేండ్ల నుంచి పీజీ ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోవడం నుంచి అడ్మిషన్ల వరకు అమ్మాయిలే ముందు వరుసలో ఉన్నారు. ఈ సంఖ్య ప్రతిఏటా పెరుగుతోంది.

ప్రభుత్వ, ప్రయివేట్ కళాశాలలో.. 20వరకు స్పాట్ అడ్మిషన్స్

ఇక పీజీ కోర్సుల్లో భారీగా సీట్లు మిగిలి ఉండటంతో ఈ నెల 20వ తేదీ వరకు మెరిట్ కలిగి ఉన్న విద్యార్థులు ఆఫ్లియేటెడ్ (ప్రభుత్వ, ప్రయివేటు కళాశాలల్లో) కాలేజీల్లో స్పాట్ అడ్మిషన్స్ పొందవచ్చునని కన్వీనర్ ప్రొఫెసర్ ఐనవోలు పాండు రంగారెడ్డి తెలిపారు. ప్రతిభ కలిగిన విద్యార్థులకు సీట్లు కేటాయించనున్నట్టు చెప్పారు. పూర్తిస్థాయి వివరాల కోసం ఓయూ, సీపీజీఈటీ వెబ్‌సైట్లలో చూడాలని కోరారు. ఇలా స్పాట్ అడ్మిషన్స్ ద్వారా సీట్లు పొందిన విద్యార్థులకు సంబంధించిన సర్టిఫికెట్స్‌ను సంబంధిత కళాశాలల వారు కన్వీనర్‌కు 26వ తేదీవరకు సబ్మిట్ చేయాలని, వాటిని పరిశీలించి సర్టిఫై చేసి అప్రూవల్ ఇవ్వనున్నట్టు తెలిపారు. కాగా,ఉస్మానియా విశ్వవిద్యాలయంలో సీట్లు పొందటానికి 80శాతం మంది దరఖాస్తు చేసుకోవడం విశేషం.

ఇన్ని సీట్లు మిగిలి ఉండటానికి కొన్ని కారణాలు..

కామర్స్, గణితం, ఫిజిక్స్ , కెమిస్ట్రీ, స్టాటిక్స్, ఎంఎస్‌డబ్ల్యూ, ఎకనామిక్స్, తెలుగు, ఇంగ్లీషు, తదితర ప్రధాన కోర్సుల్లో (విభాగాల్లో ) అధిక సంఖ్యలో సీట్లు మిగిలి ఉన్నాయి. ప్రవేశ పరీక్షలు రాసిన విద్యార్థుల కంటే సీట్లు ఎక్కువ ఉండటం, డిమాండ్ లేకుండా కొత్త కోర్సులు పెట్టడమే సీట్లు మిగలడానికి ప్రధాన కారణంగా తెలుస్తోంది. అలాగే, విద్యార్థులు కేవలం యూనివర్సిటీల్లో సీట్లు వస్తేనే చేరేందుకు ఆసక్తి చూపుతున్నారని, ప్రభుత్వ, ప్రయివేట్ కాలేజీల్లో చేరేందుకు ఆసక్తి చూపడం లేదని తెలిసింది. ఉన్నత విద్య కంటే డిగ్రీ పూర్తి కాగానే పలు జాబ్స్ కోసం ప్రిపరేషన్ కావడమూ కారణమే.

# మామునూరు ఎయిర్‌పోర్టు భూసేకరణకు రూ.205 కోట్లు

- జీవో విడుదల చేసిన ప్రభుత్వం
- డీపీఆర్ సిద్ధం చేయాలని ఆదేశాలు



వరంగల్ (తరంగాలు)

మామునూరు ఎయిర్‌పోర్టును పునరుద్ధరించ డానికి అవసరమైన 253 ఎకరాల భూమిని సేకరించడానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.205 కోట్లను మంజూరు చేస్తూ ఉత్తర్వులను జారీ చేసింది. ఈ మేరకు డీపీఆర్ సిద్ధం చేయాలని ఆర్ అండ్ బీ శాఖను ఆదేశిస్తూ ఉత్తర్వులు విడుదల చేశారు. దాంతో మామునూరు ఎయిర్‌పోర్టు నిర్మాణానికి ముందడుగు పడ్డట్టయింది. ఇటీవల విమానాశ్రయం పునరుద్ధరణకు అవసరమైన 253 ఎకరాలను సేకరించడానికి మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యేలు, కలెక్టర్ గుంటూరుపల్లి గ్రామంలో గుంటూరుపల్లి, గాడిపల్లి, నక్కలపల్లి గ్రామ రైతులతో సమావేశాన్ని నిర్వహించిన విషయం విదితమే. కాగా, ఇప్పటివరకు మామునూరు ఎయిర్‌పోర్ట్ పునరుద్ధరణ సాధ్యమవుతుందో లేదోనన్న అనుమానాలను పటాపంచలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం వేగంగా చర్యలు తీసుకోవడం పట్ల ఉమ్మడి వరంగల్‌లో హర్షాతిరేకం వ్యక్తమవుతుంది.

**మూడు గ్రామాల్లో 253 ఎకరాలు**

మామునూరు విమానాశ్రయానికి 950 ఎకరాల భూమి అవసరముండగా, ప్రస్తుతం 693 ఎకరాల భూమి ఎయిర్‌పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ) ఆధీనంలో ఉంది.. మరో 253 ఎకరాల భూమి అవసరముండగా, ఖిలావరంగల్ మండలంలోని గుంటూరుపల్లి, గాడిపల్లి, నక్కలపల్లి గ్రామాల్లో ఈ భూమిని సేకరించనున్నారు. నక్కలపల్లిలో 43 ఎకరాలు, సంగెం మండలంలోని గుంటూరుపల్లిలో 185 ఎకరాలు, గాడిపల్లిలో 25 ఎకరాలను రైతులు కోల్పోతున్నారు. గాడిపల్లి గ్రామంలో 12 ఇండ్లు, ఒక చెరువు కూడా భూ సేకరణలో పోనుంది. వంద ఎకరాల ఆయకట్టు ఉన్న ఈ చెరువును ప్రత్యామ్నాయంగా మరో స్థలంలో నిర్మించడానికి అధికారులు, ప్రజాప్రతినిధులు అంగీకరించారు. చెరువు కింద ఉన్న 100 ఎకరాల ఆయకట్టులో 25 ఎకరాల ఆయకట్టును రైతులు విమానాశ్రయం కింద కోల్పోతున్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper

# బీఆర్ఎస్‌కు ప్రొటెక్టర్‌గా బీజేపీ

(మొదటి తరువాయి)

చూపించడం, ప్రభుత్వాల దృష్టికి తేవడం అని అన్నారు. కానీ బీజేపీ నేతలు మాత్రం ఫోటో షూట్లు కొత్త బెడ్లు కొత్త బెడ్‌షీట్లు దోమలు కుట్టకుండా కాళ్లకు సాక్స్ వేసుకుని నిద్ర చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం మూసీ పక్కనగానీ, బఫర్ జోన్లో కూడా నిద్ర చేయలేదన్నారు. మూసీకి ఎక్కడో దూరంగా నిద్ర చేస్తే కాలుష్యం, దుర్గంధం, దోమలు, ఈగలతో ప్రజలు పడుతున్న కష్టాలు ఎలా తెలుస్తాయని ప్రశ్నించారు. ఇంతకు కిషన్‌రెడ్డికి మురుగు వాసన వచ్చిందో, లేదో చెప్పాలని డిమాండ్ చేశారు. మోడీ సీఎంగా ఉన్న సమయంలో సబర్మతి రివర్ ఫ్రంట్ ప్రారంభించి 20 ఏండ్లు అవుతున్నా పూర్తి కాలేదన్నారు. అక్కడి 13వేల మంది నిర్వాసితులకు పరిహారం కూడా ఇవ్వలేదని విమర్శించారు. సబర్మతికి లేని అభ్యంతరం మూసీకి ఎందుకు పెడుతున్నారని ప్రశ్నించారు. ఆదివారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఎంపీ బలరాం నాయక్, పార్టీ నేతలతో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు. బీఆర్ఎస్‌కు ఎప్పుడు కష్టమొచ్చినా బీజేపీ రక్షణ కవచంలా నిలబడుతుందని అన్నారు. అనేక విషయాల్లో ఆ రెండు పార్టీలు పరస్పరం సహకరించుకుంటున్నాయని విమర్శించారు. మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు డీపీఆర్ వచ్చేంతవరకు కూడా ఓపిక పట్టరా? అని బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలను ప్రశ్నించారు. మూసీ నిద్ర పేరిట చిలిపి చేష్టలు చేస్తున్నారని అన్నారు. 'చారుపే చర్చ' కాదు%ొ%'మూసీ పే చర్చ' చేయాలని కోరారు. మూడు నెలలపాటు నిద్ర చేస్తే అర్థమవుతుందంటూ సీఎం సూచించారనీ, 12 గంటలు నిద్ర చేస్తే ఏం తెలుస్తుందని ప్రశ్నించారు. అక్కడికెళ్లి కేంద్ర మంత్రి ఏం సాధించారని అన్నారు. నిరాశ్రయులకు డబుల్‌బెడ్ రూమ్‌లు ఇస్తామన్నారు. గుజరాత్‌కు గులాములుగా మారి, రాష్ట్ర ప్రభుత్వాన్ని బదనాం చేస్తున్నారని విమర్శించారు. దక్షిణ భారతదేశం అభివృద్ధి కాకూడదా? అని ఆయన ప్రశ్నించారు. మూసీ రంగారెడ్డి, హైదరాబాద్, నల్లగొండ జిల్లాల గుండా 150 కి.మీ దూరం ప్రవహిస్తున్నదని చెప్పారు. ఆ రైతులకు పంట పొలాలకు నీరు అందుతుందన్నారు. రానున్న కాలంలో ప్రళయాలు వస్తాయని నిపుణులు చెబుతున్నారని చెప్పారు. దీంతో ప్రజలకు సురక్షితమైన హైదరాబాద్‌ను అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి ముందుకు పోతున్నారని అన్నారు. మూసీ ప్రక్షాళనపై కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ అవగాహన ఉందనీ, కాబట్టి తాము నిద్ర చేయాల్సిన అవసరం లేదని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. అయితే మూసీ నిద్ర చేసిన కిషన్‌రెడ్డి ప్రభుత్వానికి మంచి ప్లాన్ ఇవ్వాలని కోరారు. యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్‌లాగా కాంగ్రెస్ ప్రభుత్వం బుల్డోజర్ పంపించబోదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత వ్యక్తమవుతుందంటూ ప్రశ్నించగా.. అది బీఆర్ఎస్, బీజేపీ సృష్టిస్తున్న ప్రచారమేనని చెప్పారు. కేటీఆర్ అరెస్టుకు గవర్నర్ అనుమతి కోరామనీ, ఆయన ఎందుకు అనుమతి ఇవ్వడం లేదో అర్థం కావడం లేదన్నారు. ఎంపీ బలరాం నాయక్ మాట్లాడుతూ.. లగచర్ల నిర్వాసితులకు భూమికి భూమి, భూమి అందుబాటులోని సమయంలో పైసలు ఇస్తామన్నారు. ఫార్మా కంపెనీకి భూసేకరణ కోసం ప్రయత్నిస్తున్న క్రమంలోనే బీఆర్ఎస్ రైతులను రెచ్చగొట్టిందని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రచారాన్ని ప్రజలు నమ్మకూడదని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందన్నారు. లగచర్లలో ఫార్మా కంపెనీ సీఎం అల్లుడు కోసమేనా? అన్న ప్రశ్నకు అది బీఆర్ఎస్ చేస్తున్న పుకార్లు అని ఎంపీ కొట్టిపారేశారు.

# హైపర్‌సోనిక్ క్షిపణి పరీక్ష సక్సెస్

(మొదటి తరువాయి)

రక్షణ పరిశోధన-అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఏ) ఈ పరీక్షను నిర్వహించింది. భారత్ పరీక్షించిన తొలి హైపర్‌సోనిక్ క్షిపణి ఇదే కావడం గమనార్హం. బాలిస్టిక్ క్షిపణుల వేగంతో సమానంగా ఇది ప్రయాణిస్తుంది. అదే విధంగా క్రూయిజ్ క్షిపణుల సామర్థ్యం వీటి సొంతం. ప్రయోగంపై రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో స్పందిస్తూ 'ఒడిషా తీరంలోని డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ఐలాండ్ నుండి హైపర్‌సోనిక్ క్షిపణిని విజయవంతంగా పరీక్షించడం ద్వారా భారత్ ఒక ప్రధాన మైలురాయిని అధిగమించింది. ఇది చారిత్రాత్మక ఘట్టం. ఈ పరీక్ష కీలకమైన, అత్యాధునికమైన సైనిక సాంకేతికతలను కలిగిన కొన్ని దేశాల సరసన భారత్‌ను చేర్చింది' అని కొనియాడారు. దేశీయ పరిజ్ఞానంతోనే సాయుధ దళాల అవసరాల కోసం ఈ క్షిపణి వివిధ పేలోడ్లను తన వెంట తీసుకుపోతుందని, 1,500 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను సైతం చేరుకుంటుందని అధికారిక ప్రకటనలో వివరించారు. ఈ క్షిపణిని పూర్తిగా దేశీయ పరిజ్ఞానంతో హైదరాబాదులోని డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం క్షిపణి కాంప్లెక్స్ ప్రయోగశాలలలో అభివృద్ధి చేశారు. ఈ ప్రాజెక్టులో ఇతర డీఆర్‌డీఓ ల్యాబ్‌లు, పరిశ్రమ భాగస్వాములు కూడా పాలుపం చుకున్నారు. మన దేశం నాలుగు సంవత్సరాల క్రితమే హైపర్‌సోనిక్ టెక్నాలజీ డిమానిస్ట్రేటర్ వెహికల్ (హెచ్‌ఎస్‌టీడీవీ)ని విజయవంతంగా పరీక్షించింది. తద్వారా ఈ సాంకేతిక పరిజ్ఞానాన్ని కలిగిన అమెరికా, చైనా, రష్యా సరసన చేరింది. కాగా కీలకమైన అనేక సాంకేతికతలను సరిచూసుకున్న తర్వాతే సూపర్‌సోనిక్ క్షిపణిని పరీక్షించారు.

### ప్రత్యేకతలు ఇవే

ఈ క్షిపణి గంటకు 6,115 కిలోమీటర్ల వేగంతో%ొ% అంటే శబ్దం కంటే ఐదు రెట్ల వేగంతో ప్రయాణిస్తుంది. ఇతర బాలిస్టిక్, క్రూయిజ్ క్షిపణుల వేగంతో పోలిస్తే ఇది చాలా ఎక్కువ. సంప్రదాయ క్షిపణులతో పోలిస్తే వీటి ఆచూకీని కనిపెట్టడం చాలా కష్టం. ఇవి నిమిషాల వ్యవధిలోనే సంప్రదాయ, అణు పేలోడ్లను సరఫరా చేయగలవు. ఈ క్షిపణులు మధ్యలోనే తమ గమ్యాన్ని మార్చుకుంటాయి. కాబట్టి దానిని అంచనా వేయడం అసంభవం. క్షిపణిలోని స్క్రామ్‌జెట్ ఇంజిన్లు వాతావరణం నుండి ప్రాణవాయువును గ్రహించి హైడ్రోజన్ ఇంధనంతో దానిని కలుపుకొని ప్రయాణిస్తాయి.

# మరోసారి భగ్గుమన్న మణిపూర్

(మొదటి తరువాయి)

మంత్రులు, ఎమ్మెల్యేల నివాసాలపై దాడి చేశారు. ఇళ్లు, ఆస్తులను దగ్ధం చేశారు. ఇటీవల కిడ్నాప్‌కు గురైన ఆరుగురిలో ఇద్దరి మృతదేహాలు లభ్యం కావడంతో ఆందోళనకారులు ఈ విధ్వంసానికి పాల్పడుతున్నారు. మహిళలు, చిన్నారులను పొట్టనపెట్టుకుంటున్న వారిని శిక్షించలేకపోతే పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. శనివారం రాత్రి ఆందోళనకారులు ఇంఫాల్ ఈస్ట్‌లో ఉన్న ముఖ్యమంత్రి బీరెన్ సింగ్ పూర్వీకుల నివాసంపై దాడికి దిగారు. అయితే భద్రతా సిబ్బంది ఆందోళనకారులపై టియర్ గ్యాస్, రబ్బరు బుల్లెట్లు ప్రయోగించి వారిని నిలువరించారు. అలాగే, ఆందోళనకారులు నింగ్‌తౌఖోంగ్‌లో పిడబ్ల్యూడి మంత్రి గోవిందాస్ కొంతౌజం, లాంగ్‌మీడాంగ్ బజార్‌లో హియాంగ్లాం బిజెపి ఎమ్మెల్యే వై. రాధేశ్యామ్, తౌబల్ జిల్లాలో వాంగ్‌జింగ్ టెన్థా బిజెపి ఎమ్మెల్యే పవోనమ్ బ్రోజెన్, ఖుంద్రాక్‌పామ్ తూర్పు జిల్లా కాంగ్రెస్ ఎమ్మెల్యే టీ లోకేశ్వర్‌ల ఇళ్లను కూడా తగులబెట్టారు. అయితే ఈ సమయంలో శాసనసభ్యులు, వారి కుటుంబ సభ్యులు ఇంట్లో లేరు, ఈ సంఘటనలలో ఇళ్ళు పాక్షికంగా కాలిపోయాయని పోలీసులు తెలిపారు. అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చినట్లు చెప్పారు. ఆందోళనకారులు బిజెపి ఎమ్మెల్యే, బీరెన్ సింగ్ అల్లుడు ఆర్‌కె ఇమోతో సహా మంత్రులు సపమ్



రంజన్, ఎల్. సుసీంద్రో సింగ్, వై. ఖేమ్‌చంద్, బిజెపి శాసనసభ్యులు సపం కుంజకేసోర్, జోయ్కిషన్ సింగ్ ఆస్తులను కూడా ధ్వంసం చేశారు.

వాంగ్‌ఖేరు సీటుకు చెందిన జెడియు ఎమ్మెల్యే అరుణ్ లాంగ్‌తబల్‌కు చెందిన శాసనసభ్యుడు కరమ్ శ్యామ్‌ల ఇళ్లను కూడా వారు ఘెరావ్ చేశారు. కైషామ్‌థాంగ్ స్వతంత్ర శాసనసభ్యుడు సపమ్ నిషికాంత సింగ్‌కు చెందిన స్థానిక వార్తాపత్రిక కార్యాలయ భవనాన్ని లక్ష్యంగా చేసుకుని దాడులు చేశారు. ఈ అల్లర్లతో శాంతి భద్రతల పరిస్థితి అదుపు తప్పడంతో ఇంఫాల్ లోయలోని ఇంఫాల్ ఈస్ట్, ఇంఫాల్ వెస్ట్, బిష్ణుపూర్, తౌబాల్, కక్‌చింగ్ జిల్లాలలో నిరవధిక కర్ఫ్యూ విధించారు. ఇంటర్నెట్ సేవలు నిలిపివేశారు. ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యే నివాసాల వద్ద భద్రత పెంచారు. ఇంఫాల్‌లోని వేర్వేరు ప్రాంతాలలో ఆందోళన చేస్తున్న నిరసనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు భాష్పవాయు గోళాలు ప్రయోగించారు.

### ఏం జరిగింది ?

ఇటీవల జిరిబామ్‌లో ఉగ్రవాదులు, భద్రతాదళాల మధ్య కాల్పులు జరిగిన తర్వాత జిరిబామ్‌లోని పునరావాస కేంద్రం నుండి ఆరుగురు అదృశ్యమయ్యారు. వీరిలో ఇద్దరు మహిళలు, ఓ చిన్నారి మృతదేహాలు శనివారం బారక్ నదిలో లభించాయి. ఓ మహిళ, ఇద్దరు చిన్నారుల మృతదేహాలను శుక్రవారం రాత్రి కనుగొన్నారు. దీనిపై ఆగ్రహించిన నిరసనకారులు ప్రదర్శనలు జరిపారు.

# పారదర్శకంగా ఉద్యోగాల భర్తీ

(మొదటి తరువాయి)

ఉద్యోగాల భర్తీ ప్రక్రియ పూర్తి పారదర్శకంగా జరుగుతున్నదని స్పష్టం చేశారు. మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ద్వారా 11 నెలల్లోనే 7 వేల పైచిలుకు పోస్టులను భర్తీ చేశామని మంత్రి గుర్తు చేశారు. మరో 2,322 నర్సింగ్ ఆఫీసర్ పోస్టులు, 732 ఫార్మాసిస్ట్ (గ్రేడ్ 2) పోస్టులు, 1,284 ల్యాబ్ టెక్నీషియన్ పోస్టులు, 435 సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టులు, 156 ఆయుష్ మెడికల్ ఆఫీసర్ పోస్టులు, 45 అసిస్టెంట్ ప్రొఫెసర్(ఎంఎన్‌జే) పోస్టులు, 24 ఫుడ్ ఇన్‌స్పెక్టర్ పోస్టుల భర్తీ ప్రక్రియ కొనసాగుతోందని వెల్లడించారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. భవిష్యత్తులో మరిన్ని పోస్టులకు నోటిఫికేషన్లు వస్తాయని తెలిపారు. విద్యార్హతలు, రాతపరీక్షలు ఇతర నిబంధన ప్రకారం పారదర్శకంగా ఈ పోస్టుల భర్తీ జరుగుతున్నదని చెప్పారు. ఉద్యోగాలు ఇప్పిస్తామనే దళారులుంటే మోసపోకుండా అలాంటి వారి సమాచారాన్ని పోలీసులకు ఇచ్చి, వారిపై ఫిర్యాదు చేయాలని సూచించారు. ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు, మెడికల్ రిక్రూట్‌మెంట్ బోర్డుకు మోసగాళ్ల సమాచారాన్ని అందజేయాలని కోరారు. ఉద్యోగాలు ఇప్పిస్తామని మోసం చేసేవారిపై కఠిన చర్యలు ఉంటాయని మంత్రి హెచ్చరించారు.

## మిస్ యూనివర్స్ గా డెన్మార్క్ బ్యూటీ విక్టోరియా థెల్విగ్

(మొదటి తరువాయి)

చిడిమ్మా అడెట్షినా ఎంపికయ్యారు. కాగా, ఈ విశ్వసుందరి పోటీల్లో భారత్ తరఫున ప్రాతినిధ్యం వహించిన మిస్ ఇండియా (యూనివర్స్) రియా సింఘా టాప్-12లో చోటు దక్కించుకోవడంలో విఫలమైంది. ప్రాథమిక రౌండ్లలో రాణించినప్పటికీ, ఫైనల్ రౌండ్ చేరేందుకు ఆ ప్రతిభ సరిపోలేదు. ఈసారి మిస్ యూనివర్స్ పోటీల్లో టాప్-12లో ఏడుగురు లాటిన్ అమెరికా దేశాలకు చెందినవారే. ఈ అందాల పోటీలు మెక్సికో దేశంలో జరిగాయి.

## ఈవీలకు బంపర్ ఆఫర్

(మొదటి తరువాయి)

ఉంటుందని తెలిపారు. ఎలక్ట్రిక్ బస్సులు, కార్లు, ఆర్టీసీ, ప్రయివేటు ఎలక్ట్రిక్ బస్సులు కొనుగోలు చేస్తే వందశాతం పన్ను మినహాయింపులు ఉంటాయని వివరించారు. ఈ మేరకు జీవో నెంబర్ 41 జారీ చేశామన్నారు. ఈ పాలసీ రాష్ట్రం మొత్తానికి వర్తిస్తుందన్నారు. సోమవారం నుంచే ఈ పాలసీ అమల్లోకి వస్తుందనీ, ఎలక్ట్రిక్ వాహనాలకు ఎలాంటి పరిమితి లేదని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో కాలుష్య నియంత్రణ కోసం మూడు వేల బస్సుల స్థానంలో ఎలక్ట్రిక్ బస్సులు తేవాలని ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. ఇప్పటి వరకు పరిమితి సంఖ్యలోనే ఎలక్ట్రిక్ వాహనాలు వాడుతున్నారనీ, ఈ సంఖ్యను పెంచడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రజలు ఈవీ వాహనాల కొనుగోలుకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. 15 ఏండ్లు దాటిన వాహనాలను స్క్రాప్ చేసేందుకు ప్రత్యేక పాలసీ తెచ్చామని గుర్తుచేశారు. పాత వాహనాలను ఆ పాలసీ ద్వారా స్క్రాప్ చేస్తే, ప్రోత్సాహకాలు లభిస్తాయని చెప్పారు. దేశంలో ఏటా రోడ్డు ప్రమాదాల వల్ల 1 లక్ష 50 వేల మంది చనిపోతున్నారనీ, రాష్ట్రంలో రోజుకు 20 మంది చనిపోతున్నారని వివరించారు. రోడ్డు భద్రతపై లైసెన్స్ ఇచ్చేముందు అవగాహన కల్పించాలని గురువారెడ్డి సంస్థ సిఫార్సు చేసిందనీ, దాన్ని అమలు చేస్తామన్నారు. యునిసెఫ్ ద్వారా పాఠశాలల్లో అవగాహనా పార్కులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. రవాణాశాఖకు కొత్త లోగో, కొత్త వాహనాలు వస్తాయనీ, కొత్తగా ఎన్‌ఫోర్స్‌మెంట్‌ను కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ ఎన్‌ఫోర్స్‌మెంట్ ట్రాఫిక్ పోలీసుల మాదిరే వాహనాల తనిఖీలు చేస్తారని చెప్పారు. ఎలక్ట్రిక్ వాహనాల కంపెనీలు చార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని కోరారు. గతంలో 5వేల ఈవీ వాహనాలకు మాత్రమే వర్తించేలా పన్ను మినహాయింపులు ఇచ్చారనీ, ఇప్పటి వరకు లక్షా 70 వేల ఎలక్ట్రిక్ వాహనాలు రిజిస్ట్రేషన్ అయ్యాయని చెప్పారు. తాము ఈ పరిమితిని ఎత్తేస్తున్నామన్నారు. పొల్యూషన్ చెకప్ చేసే వాహనాలు సరిగా పనిచేయట్లేదనీ, అందుకే ఆటోమేటిక్ టెస్టింగ్ సెంటర్స్ తీసుకొస్తున్నామన్నారు. సమావేశంలో రవాణాశాఖ కార్యదర్శి వికాస్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## వరిసాగుపై బీఆర్ఎస్‌ది తప్పుడు ప్రచారం

(మొదటి తరువాయి)

చేయకపోయినా, కాళేశ్వరంతో సంబంధం లేకుండా తెలంగాణ ఆవిర్భావం తర్వాత తొలిసారి రికార్డు స్థాయిలో వరిధాన్యం పండిందని తెలిపారు. ఇది తెలంగాణ రైతుల ఘనత అనీ, వారి శ్రమ, చెమట, కష్టానికి ఫలితం దక్కిందన్నారు. తెలంగాణ రైతు దేశానికే గర్వకారణమనీ, ఈ ఘనత సాధించిన ప్రతి రైతు సోదరుడికి హృదయపూర్వక అభినందనలు తెలుపుతున్నామని ఆ ట్వీట్‌లో పేర్కొన్నారు. వరి దిగుబడిలో తెలంగాణా రికార్డ్ 66.77 లక్షల ఎకరాలలో 153 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి :మంత్రి ఉత్తమ్ వరి దిగుబడిలో తెలంగాణ రికార్డ్ సాధించిందని పౌరసరఫరాలశాఖ మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. 66.77 లక్షల ఎకరాలలో 153 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి సాధించిందని చెప్పారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నప్పుడు గానీ, తెలంగాణా ఏర్పడ్డాక ఇంతటి దిగుబడి మొదటిసారని చెప్పారు. ఇది యావత్ భారత దేశంలొనే వరి దిగుబడి అరుదైన రికార్డుగా నమోదు అయ్యిందని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు చెందిన మూడు బ్యారేజీ లు పని చెయ్యక పోయినా వరి దిగుబడిలో అపురూపమైన విజయాన్ని సాధించామని వెల్లడించారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముమ్మాటికీ ఇది రైతు పక్షపాత ప్రభుత్వంగా పని చేస్తున్నదని తెలిపారు.

## ప్రధాని మోడీకి నైజీరియా అత్యున్నత పురస్కారం..

(మొదటి తరువాయి)

ప్రదానం చేసింది. అనంతరం, ఇప్పుడు మోడీకి అందజేయనున్నది. విదేశాల్లో మోడీ అందుకున్న అత్యున్నత అంతర్జాతీయ అవార్డుల్లో ఇది 17వ పురస్కారం. "నైజీరియాలోని అబుజా చేరుకున్న మోడీకి ఫెడరల్ క్యాపిటల్ టెరిటరీ మంత్రి నైసోమ్ ఎజెన్‌వో సాదరంగా స్వాగతం పలికి జ్ఞాపికను అందజేశారు. ఇది భారత ప్రధానిపై వారికున్న నమ్మకం, గౌరవానికి ప్రతీక" అని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ పేర్కొన్నది. దేశాధ్యక్షుడు బొలా అహ్మద్ టినుబు ఆహ్వానం మేరకు మూడు దేశాల పర్యటనలో భాగంగా ప్రధాని ఆదివారం నైజీరియా చేరుకున్నారు. తర్వాత జీ-20 శిఖరాగ్ర సదస్సులో పాల్గొనేందుకు బ్రెజిల్ వెళ్తారు. అక్కడ వివిధ సభ్య దేశాధినేతలతో భేటీ కానున్నారు. 18, 19 తేదీల్లో రియో డీ జనీరోలో జరిగే శిఖరాగ్ర సమావేశానికి మోడీ, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్, అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ తదితరులు హాజరుకానున్నారు. 19న మోదీ గయానాకు చేరుకుంటారు. ఆ దేశాధ్యక్షుడి ఆహ్వానం మేరకు వెళ్తున్న ఆయన 21వ తేదీ వరకు అక్కడ ఉంటారు

## సచివాలయంలో భారీ మార్పులు

(మొదటి తరువాయి)

నాలుగు వైపులా ప్రధాన గేట్లున్నాయి. నైరుతి, ఈశాన్య గేట్లను కలుపుతూ రోడ్డు నిర్మిస్తున్నారు.వాస్తు కోసమే సచివాలయం గేట్లు, రోడ్లలో మార్పులు చేస్తున్నారనే ప్రచారం సాగుతోంది.

## సంపాదకీయం

# డిజిటల్ కాలుష్యం అణు విద్యుత్

'వాతావరణ మార్పు' గురించి మాట్లాడుకునే సందర్భాలలో, నూతన సాంకేతికతలైతే, తక్కువ కర్బన అడుగు జాడల్ని (కార్బన్ ఫుట్ ప్రింట్) వదులుతాయని అంటే తక్కువ కాలుష్య కారకాలుగా ఉంటాయని అనుకుంటాము. గ్రీన్ టెక్నాలజీల ముసుగులో ఈ సాంకేతికతలు చెలామణి అవుతుంటాయి. నీలి హైడ్రోజన్, నాచురల్ గ్యాస్ లాంటి ప్రత్యామ్నాయాల గురించి యూరప్‌లో, అమెరికాలో మాట్లాడుతూ ఉంటారు. మానవ జీవితాన్ని మారుస్తున్న, తీవ్రంగా మార్చబోతున్న ఈ సాంకేతికతలన్నీ (కంప్యూటర్ సాంకేతికతలు, ప్రక్రియలు లాంటివి) ఒక సగటు మనిషికి నిరపాయకరంగానే అనిపిస్తాయి. ఇవి కల్పించే సౌలభ్యంలో పడి, వీటి వల్ల వచ్చే కాలుష్యాలను, గ్రీన్ హౌస్ ఉద్గారాలను పెద్దగా పట్టించుకోవడం లేదు. ఇప్పటి లాప్‌టాప్‌లు, టాబ్లెట్లు, స్మార్ట్ ఫోన్లు చాలా శక్తివంతమైనవి. ఎంత శక్తి అంటే, మనిషి చంద్రుడి పైకి వెళ్ళి, మళ్ళీ తిరిగి రావటానికి ఉపయోగపడిన ఒక గది అంత సైజు ఉండే కంప్యూటర్ కంటే కూడా, వందల రెట్లు శక్తివంతమైనవి. ఒక గంట సేపు చార్జి చేస్తే, ఎన్నో గంటల పాటు అవి పని చేయగలవు. వీటిలో సినిమాలు చూడొచ్చు. ప్రశ్నలు అడగొచ్చు. ఇప్పుడైతే, సెర్చ్ ఇంజిన్ల నుండే కాదు, మిలియన్ల బైట్ల సమాచారం ఉండే కృత్రిమ మేధ (ఏ.ఐ)ల నుండి కూడా ఆ జవాబులు పొందొచ్చు. ఈ కృత్రిమ మేధ సర్వవ్యాపితం. సైన్స్ అండ్ టెక్నాలజీ, వైద్యం, సినిమా, కళ, పరిశ్రమలు–అంతటా ఇదే. ఒక క్లిక్‌తో సమాచారం అందుబాటులోకి వచ్చేస్తుంది. అయితే ఇంత భారీ సమాచారం ఎక్కడ నిల్వ ఉంచి ఇస్తున్నారు? అనే అంశాన్ని ఎవరూ ఆలోచించడం లేదు. అలాగే క్రిప్టో కరెన్సీల విషయం కూడా. అమ్ముతున్నారు, కొంటున్నారు. కానీ వాటి తయారీపై ఆలోచన లేదు. పెద్ద పెద్ద సర్వర్లను వాడే కంపెనీలు, ఇప్పుడు పెద్ద పెద్ద క్లౌడ్ సర్వీసులను వాడుతున్నాయి. అవి ఎక్కడో ఉండి, మనకు కనపడకుండానే భారీ సమాచారాలను నిల్వ ఉంచుతున్నాయి. ఇదంతా చాలా అద్భుతంగా, ఒక కొత్త ప్రపంచం లాగా, నమ్మశక్యం కానంతగా అనిపిస్తుంది. పర్యావరణానికి ఎటువంటి హాని కూడా జరగదన్నట్టుగా, సున్నితంగా ఉన్నట్టుగా కూడా ఉంటుంది. కానీ ఒక ప్రమాదకరమైన, భయానకమైన, వికారమైన వాస్తవాలు ఇందులో ఉన్నాయి.

### ఉద్గారాలు

విద్యుత్ ఎక్కువగా వాడే కొద్దీ, ఎక్కువ ఉద్గారాలు వెలువడతాయి. కృత్రిమ మేధ, క్రిప్టో కరెన్సీలు, బిగ్ డేటాలకు చాలా ఎక్కువ విద్యుత్ వాడకం అవసరం అవుతుంది. వినియోగదారుల షాపింగ్ ప్రవర్తనల గుర్తింపు, ముఖ కవళికల గుర్తింపు, సోషల్ మీడియా, ఇంటర్నెట్ ట్రాకింగ్– లాంటి వాటిల్లో చాలా ప్రాసెసింగ్ ఉంటుంది. ఈ ప్రక్రియ కంటికి కనిపించదు. కానీ పెద్ద పెద్ద సర్వర్లు, వాటిని ఉంచే పెద్ద పెద్ద భవనాలు, వాటికున్న బృహత్తరమైన కంప్యూటింగ్ శక్తి సామర్థ్యాలు, వాటిని చల్లబరిచేందుకు ఎంతో నీరు, పెద్ద పెద్ద ఫ్యాన్లు అవసరమవుతాయి. ఇంత పెద్ద ఎత్తున విద్యుత్ వాడినప్పుడు, ఉద్గారాలు కూడా పెరుగుతాయి. పునరుత్పాదక శక్తి వాడినప్పుడు, శిలాజ వనరులు వాడినప్పటి కంటే తక్కువ ఉద్గారాలు వెలువడవచ్చు. కానీ వాటి వల్ల వచ్చే, అదనపు సమస్యలు వేరే ఉన్నాయి. ఈమధ్య కాలంలో, డిజిటల్ ప్రపంచం నుంచి వెలువడుతున్న ఉద్గారాలు ఆకాశాన్ని అంటుతున్నాయి. 2010 సంవత్సరంలో ఇంటర్నెట్‌తో అనుసంధానింపబడిన పరికరాలు 100 కోట్లు ఉంటే, 2025 వచ్చేసరికి 5000 కోట్లు, 2030 వచ్చేసరికి 10000 కోట్లు ఉంటాయని అంచనా. మొత్తం ప్రపంచ వ్యాప్త ఉద్గారాలలో డిజిటల్ రంగం నుండి వచ్చేవే, 3.5 శాతం దాకా ఉండొచ్చు. వైమానిక రంగం నుంచి వచ్చే ఉద్గారాలను (2.5 శాతం) ఇది ఇప్పుడు మించిపోయింది. వాస్తవిక కరెన్సీని అనుకరించే, దాదాపు సమానమనిపించే క్రిప్టో కరెన్సీని వెలికి తీయడానికి కూడా ఎంతో డేటా వినియోగం, శక్తి వినియోగం జరుగుతుంది. గ్లోబల్ ఉద్గారాలలో దీని వాటా 0.7 శాతం ఉంటుంది. వీటన్నింటిలో, ఉత్పత్తి ప్రక్రియల వల్ల సగం ఉద్గారాలు వెలువడితే, మరో సగం వినియోగం ద్వారా వెలువడతాయి. స్మార్ట్ ఫోన్ల వినియోగం, కత్రిమ మేధ వినియోగం పెరిగే కొద్దీ, ఎన్నో రెట్లు ఈ ఉద్గారాలు కూడా పెరుగుతాయి.

### ఉద్గారాల లెక్కలు –సమస్యలు

ఈ ఉద్గారాలను సరిగ్గా లెక్కించాలంటే, అవసరమైన డేటాను పరిశ్రమలు ఇవ్వడం లేదు. ఇతర పరిశ్రమలలో ఉన్నట్టుగా, ఉద్గారాలకు సంబంధించిన ప్రామాణికరింపబడిన లెక్కలు కానీ, ప్రోటోకాల్స్ గాని ఇక్కడ లేవు. ప్రాసెసింగ్ ఎంత జరుగుతోందనే సమాచారం మాత్రం కొంత ఉంది. క్లౌడ్ కంప్యూటింగ్, డేటా స్టోరేజ్, ఏ.ఐ ప్రాసెసింగ్ లాంటివి జరిగే డేటా సెంటర్లకు, క్రిప్టో కరెన్సీ మైనింగ్‌లకూ అవసరమయ్యే విద్యుత్తు, ప్రపంచ విద్యుత్తు వినియోగంలో 2 శాతం దాకా ఉంటే, ఉద్గారాలు 1 శాతం వరకూ ఉండొచ్చు. అయితే ఇవన్నీ కూడా పాత లెక్కలే. పెద్ద పెద్ద సాఫ్ట్‌వేర్ కంపెనీలు, ఏ.ఐ సర్వీసులు, ఏ.ఐ సాఫ్ట్‌వేర్లు, హార్డ్‌వేర్ల విస్ఫోటానికి ముందు లెక్కలు ఇవన్నీ. ఈ మధ్య ఐఎంఎఫ్ ఒక లెక్క వేసింది. డేటా సెంటర్లు, క్రిప్టో కరెన్సీల వాటా ప్రపంచ విద్యుత్ వినియోగంలో 3.5 శాతం ఉండవచ్చని చెప్పింది. ఇది ఐదవ పెద్ద దేశమైన, జపాన్ విద్యుత్ వినియోగానికి దాదాపు సమానం. అయితే కచ్చితంగా లెక్క వేయడం ఇప్పటికీ సాధ్యం కావడం లేదు. ప్రపంచంలోని ఎక్కడెక్కడి ప్రాంతాలకో డేటా ప్రాసెసింగ్‌ను, క్లౌడ్ స్టోరేజ్‌ను, ఔట్ సోర్స్ చేయడం లాంటి బిజినెస్ మోడళ్ల వల్ల కచ్చితమైన లెక్కలు సాధ్యం కావడం లేదు.

ఇదంతా డేటా ప్రాసెసింగ్‌కు సంబంధించిన విషయం. కానీ డేటా వినియోగం, వైపు నుండి ఎంత ఉద్గారాలు వస్తాయనే విషయంలో చాలా తక్కువ అధ్యయనం ఉంది. ఈ మధ్య కాలంలోనే ఎం.ఐ.టి లాంటి చోట్ల కొన్ని అధ్యయనాలు జరుగుతున్నాయి. ఉదాహరణకు ఏ.ఐ ని ఉపయోగించి ఒక ఇమేజ్‌ను సృష్టించడానికి అయ్యే విద్యుత్తు, ఒక స్మార్ట్ ఫోన్‌ను పూర్తిగా చార్జ్ చేయడానికి అయ్యే విద్యుత్‌తో సమానమని అంటున్నారు. గూగుల్ సెర్చ్ కంటె చార్ట్ జిపిటి పదింతలు ఎక్కువ విద్యుత్‌ను వినియోగిస్తుందని అంటున్నారు. చాలా స్మార్ట్ ఫోన్లలో, ఏ.ఐ డిఫాల్ట్ ఆప్షన్‌గా ఉంది. అంటే గూగుల్ సెర్చ్‌కు అడ్డుపడుతుంది. సాధారణ సాఫ్ట్‌వేర్ కంటే ఈ ఏ.ఐ సాఫ్ట్‌వేర్ 33 రెట్లు ఎక్కువ విద్యుత్తును వాడుకుంటుంది. వరల్డ్ ఎకనమిక్ ఫోరం అంచనా ప్రకారం, ఏ.ఐ కంప్యూటింగ్, ప్రతి వంద రోజులకు రెండింతలు పెరుగుతోంది.

# విద్వేష వివాదాలు, విశాల ప్రయోజనాలు!



మీడియా వికృత పోస్టులు, నేతల విద్వేష ప్రసంగాలతో దేశంలో రాజకీయాలు వివాదాస్పదంగా మారుతున్నాయి. వ్యక్తిగత అసభ్యత, కుల మత తత్వాలను రెచ్చగొట్టడం, కుటుంబాలను, మహిళలను కించపర్చడం నిత్యకృత్యంగా మారుతున్నాయి. పాలకవర్గ పార్టీలు తాము అధికారంలో వుంటే ఒక విధంగా, ప్రతిపక్షంలో వుంటే మరో విధంగా స్పందిస్తున్నాయి.మీడియాపై వారికివున్న పట్టును బట్టి దేన్ని పెద్దది చేయాలి? ఏది పక్కకు తోసేయాలి అన్నది కూడా ఆ ప్రకారమే జరిగిపోతున్నది. సాధారణ ప్రజానీకం, ఆలోచనాపరులు, ప్రజాస్వామిక వాదులకు మాత్రం ఈ వాతావరణం దుర్భరంగా మారుతున్నది. కొత్త ఎన్‌డిఎ ప్రభుత్వం ఏర్పడిన ఆంధ్రప్రదేశ్‌లోనైతే టీడీపీ–జనసేన కూటమికీ వైసీపీకి మధ్య దీనిపై కురుక్షేత్రమే నడుస్తున్నది. రోజూ కేసులు, అరెస్టులు, దాడులు, ప్రతిదాడులతో ప్రకంపనలు సాగుతున్నాయి.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోషల్ మీడియాపై ప్రత్యేక అధ్యయనానికి పిలుపునిచ్చారు. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు సర్కారు ఏకంగా ఒక చట్టమే తెస్తానంటున్నది. మాజీ ముఖ్యమంత్రి జగన్, ఆయన వైసీపీ ఇదే సమస్యగా మాట్లాడుతున్నారు. రెండు పార్టీలు వాటి శ్రేణులు అవతలివారినే దోషులుగా చూపిస్తూ తాము చేసినవన్నీ సరైనవన్నట్టు వ్యవహరి స్తున్నాయి. జాతీయ స్థాయిలోనూ బీజేపీ మత రాజకీయాలు,ఆయా రాష్ట్రాల పరిస్థితిని బట్టి విభిన్న రాజకీయ శక్తులు కూడా ఇదే తరహాలో పావులు కదుపుతున్నాయి. వీటన్నిటి మధ్యలో మీడియా, సోషల్ మీడియాల అర్థమే మారిపోతున్నట్టు కనిపిస్తున్నది.మరోవైపు ఈ పేరుతో మీడియా స్వేచ్ఛపైనే దాడిచేసే ధోరణులూ పెరగడం కూడా ఆందోళన కలిగిస్తుంది.

### 'అసభ్య' యుద్ధం


ఏపీలో ఎన్నికలకు బాగా ముందునుంచే రెండు ప్రధాన పాలకపార్టీలు పోటాపోటీగా సోషల్ మీడియా సమ్మేళనాలు జరిపి యుద్ధానికి సిద్ధం చేశాయి.పాలక వైసీపీపైన, ముఖ్యమంత్రి జగన్ పోకడలపైనా తీవ్రమైన విమర్శలు, ఆరోపణలు నడిచాయి. అప్పటి ఎంపీ రఘురామకృష్ణరాజు, తెలుగుదేశం ప్రతినిధులు కొందరు తనను అవమానించారంటూ వైసీపీ ప్రభుత్వం అరెస్టులు చేయడం,కస్టడీలో చిత్రహింసలు దేశవ్యాపిత చర్చకూ కేసులకూ కారణమైనాయి.ఈ కేసుల నేపథ్యంలో హైకోర్టు, సుప్రీంకోర్టు న్యాయమూర్తులపైనా అభ్యంతరకరపోస్టులు నడవడంతో న్యాయస్థానాలు కూడా ఆగ్రహోదగ్రమయ్యాయి. ప్రతిపక్ష నేత చంద్రబాబు సతీమణిపై హీనమైన నిందలు వేసిన మాజీ టీడీపీ కమ్ వైసీపీ సభ్యుడి నిర్వాకాన్ని ఖండించకపోగా సభ వేదికపై పరోక్షంగా పాలకపక్షం వంతపాడటంతో ఆయన సభను బహిష్కరి స్తున్నట్టు ప్రకటించారు. ఆ సమయంలో ఆయన కన్నీళ్లు పెట్టుకున్న చిత్రాన్ని వైసీపీ దాదాపు ఒక చిహ్నంలాగా వైసీపీ మీడియా ఎన్నికల పొడుగునా వాడింది. మరో వైపు వైఎస్ షర్మిల కాంగ్రెస్‌లో చేరి అధ్యక్షపదవి చేపట్టి వైసీపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పనిచేశారు. అదే సమయంలో చంద్రబాబు అరెస్టు, జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఓట్లు చీలకుండా చూస్తానని ప్రకటించడం, బీజేపీని కూడా కలుపుకోవడంతో ఎన్‌డిఎ పెద్ద విజయం సాధించింది. అంతకుముందే పవన్ వివాహంపై వికృతదాడి చేస్తున్న వైసీపీ తర్వాత షర్మిల పైనా దాడి ప్రారంభించింది. ఆఖరుకు విజయమ్మ షర్మిలపైన కూడా దారుణమైన పోస్టులు సోషల్ మీడియా నుంచి వెలువడ్డాయి. ఛానళ్లు కూడా అటోఇటో విడిపోయి ఒకరినొకరు బహిష్కరించు కుని తమ వేదికలపై తమకు అనుకూలంగా ప్రచారాలు చేసుకోవడంతో అసలు మీడియా దృశ్యమే మారిపోయింది.

### తాజా సన్నివేశం..

గతంలో వైసీపీ సర్కారు అరెస్టులు చేయిస్తే ఎన్నికల తర్వాతా ఆ అవకాశం టీడీపీ–జనసేనలకు వచ్చింది. వాటన్నిటికి గుణపాఠం చెబుతామన్న వైఖరిని సర్కారు చేపట్టింది. వందలమందికి నోటీసులు, అనేక మంది అరెస్టయ్యారు. ఇప్పుడు వైసీపీ నేతలు మానవహక్కులపై దాడి అని ఆందోళనలు చేస్తున్నారు.హైకోర్టును ఆశ్రయిస్తే మానవహక్కులకు భంగం కలిగేలా వ్యవహరించడం తగదనీ, కానీ ఇష్టానుసారం సోషల్‌మీడియాను విచ్చలవిడిగా దుర్వినియోగం చేస్తే చట్టపరిధిలో చర్య వుండాల్సిందేనని తేల్చింది. తమ న్యాయవ్యవస్థపైనా పోస్టులు పెట్టిన సంగతి గుర్తు చేసింది.ఈ మధ్య కూడా తిరుపతి లడ్డూ విచారణలో ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యలపై అభ్యంతరం వ్యక్తం చేస్తే వెంటనే సుప్రీంకోర్టు న్యాయమూర్తిపైనా వ్యక్తిగత ఆరోపణలతో టీడీపీ అనుకూల మీడియాలో పోస్టులు,వ్యాఖ్యలు వెలువడ్డాయి.జనసేన ముందునుంచీ పవన్‌ను ఎవరైనా ఏదైనా అంటే అభిమానులు ఎంతదూరమైనా వెళ్లి దాడిచేస్తారనే విధానం తీసుకుంది. మాజీ ముఖ్యమంత్రి జగన్ భార్య భారతి కూడా ఒక టార్గెట్‌గా మారారు. మరోవైపు భువనేశ్వరి, విజయమ్మ, షర్మిలపై వికృత వ్యాఖ్యల కారణంగా సహజంగానే వైసీపీ సోషల్ మీడియా ఎక్కువగా విమర్శలు ఎదుర్కొంటున్నది. ఇప్పటికైనా పునరాలోచన లేకపోగా ఈబూతు పోస్టులన్నీ ప్రజల సమస్యలపై ప్రశ్నించడంగా సమర్థించుకోవడం జరుగుతున్నది. పైగా ప్రభుత్వ వ్యవస్థలను దుర్వినియోగం చేసి ఈ సోషల్ మీడియా ప్రచారకులకు జీతాలు చెల్లించడం వంటి ఆరో పణలూ వచ్చాయి.అన్నిటికీ తన ఎదురుదాడి సమాధానమన్నట్టు వైసీపీ నాయకులు వ్యవహరిస్తున్నారు. మాపైన పోస్టులు పెట్టిన టీడీపీ–జనసేన వారి మాటేమిటని ప్రశ్నిస్తున్నారు. అయితే వారి పాలనలో ఈ కారణంగానే పలువురిని అరెస్టులు చేసిన సంగతి మర్చిపోతున్నారు.

# ఈ నగరాలకు ఏమైంది..?





అది ఒక వైభవోజ్వల మహాయుగం– వల్లకాటి అధ్వాన్న శకం, వెల్లివిరిసిన విజ్ఞానం– బ్రహ్మాజెముడులా అజ్ఞానం, భక్తి విశ్వాసాల పరమపరిధవం– పరమ పాషండాల ప్రల్లద కల్లోలం, స్వర్గానికి రాచబాట పుచ్చుకున్న జనం– నడుస్తున్నారు నరకానికి సూటిగా, అరుస్తున్నారు అధికార కంఠాలు, అంతా అమోఘంగా వుందని' అంటూ ఫ్రెంచి విప్లవం సమయంలో రెండు మహా నగరాల స్థితిగతులను చార్లెస్ డికెన్స్ 'ఏ టేల్ ఆఫ్ టూ సిటీస్' (రెండు మహానగరాలు) నవలలో కవితాత్మకంగా వర్ణిస్తాడు. 'భారతదేశంలోని మహానగరాల నేటి దుస్థితి నాటి పరిస్థితికి ఏమాత్రం తీసిపోదు' అంటారు ఈ నవలను అనువదించిన తెన్నేటిసూరి. అది చెన్నరు అయినా, హైదరాబాదైనా, బెంగళూరైనా వానలు పడితే చెరువులు. వానల్లేకున్నా ట్రాఫిక్ చెరువులు. వాయుకాలుష్యంతో ఢిల్లీ అతలాకుతలమ వుతున్నది. ప్రతిసారీ ముంబైలో వచ్చే వరదలకు జనజీవనం స్తంభించిపోతున్నది.

ఎక్కడైనా నగరాల విస్తరణ, పురోగమనం.. అక్కడి అసంఖ్యాక శ్రామికులు చెల్లించే జీవన మూల్యాల ఫలితమే. ఈ నగరాలే మానవ నాగరికతా వికాసాన్ని కాలగమనంలో ఆయా దశల్లో ప్రతిఫలిస్తాయి. మరికొన్ని కాలానికి సాక్షిగా నిలిచాయి. మహానగరాల జీవితం– ఆ దేశపు చరిత్ర–సంస్కృతితో పెనవేసుకొని వుంటుంది. అలాంటి మహానగరాల్లో దేశరాజధాని ఢిల్లీ సహా కోల్‌కత్తా, ముంబాయి, బెంగళూరు, చెన్నరు, హైదరాబాద్ వంటివి చాలానే వున్నాయి. ఈ మహానగరాల చరిత్ర, కీర్తి పేరుకు మాత్రమే.. ఇక్కడి జీవనం మహానరకం. ఈ నగరాలను విశ్వనగరాలుగా తీర్చిదిద్దాలనుకుంటున్నాయి మన ప్రభుత్వాలు. కానీ, చిన్నపాటి వర్షాలను, ఓ మోస్తరు ఎండలను కూడా తట్టుకోలేక విశ్వగురువుల కలలు గాలిబుడగల్లా పేలిపోతున్నాయి. మ్యాన్‌హోల్స్ నోళ్లు తెరుస్తున్నాయి. కొన్ని నగరాల్లో పడవలు వాడాల్సివస్తోంది. సంపన్నుల విలాసవంతమైన భవనాలు కూడా నీళ్లలో చిక్కుకుంటున్నాయి. అసలు ఈ మహానగరాలకు ఏమైంది? ఎందుకిలాంటి పరిస్థితి ఏర్పడుతోంది? మహానగరాలు అనగానే మనకు గుర్తొచ్చేది ఆకాశాన్నంటే భవనాలు, అపార్ట్‌మెంట్‌లు, కాంక్రీట్ రోడ్లు. ''ఇది అత్యంత మంచికాలం..ఇది అత్యంత చెడ్డకాలం'' అన్న ప్రారంభ వాక్యాలతో 'టేల్ ఆఫ్ టూ సిటీస్' ప్రారంభమవుతుంది. ఆ నవల్లో డికెన్స్ రాసింది రెండు దేశాల్లోని రెండు రాజధాని పట్టణాల గురించి. మనం ఇక్కడ స్పృశిస్తున్నది ఒకే దేశంలోని వివిధ పట్టణాల గురించి! అన్నింటిదీ ఒకటే బాధ. అన్నిటికీ ఒకే గాథ! చెరువులు, చెట్లు, అడవులు, వాగులు, వంకలు ఆక్రమణల పాలవుతున్నాయి. అడవుల్లో వుండాల్సిన జంతువులు.. జనవాసాల్లోకి చొరబడుతున్నాయి. కుండపోత వర్షాలు, భరించలేని ఎండలు సర్వసాధారణ మయ్యాయి. ప్రకృతి విపత్తుకి మానవ తప్పిదాలే ప్రధాన కారణమని పర్యావరణవేత్తలు తేల్చేస్తున్నారు. అయినా, ప్రకృతిని ప్రకృ తిలా వుండనీయడంలేదు. నగరీకరణ, సుందరీకరణ పేరుతో ప్రకృతి సహజత్వం విధ్వంసమౌతోంది. ఇప్పటికీ ఈ మహానగరాల్లో దశాబ్దాల నాటి డ్రెయినేజీ వ్యవస్థే కొనసాగుతోంది. వేసవిలో చెమట్లు కారే రద్దీ, వానాకాలంలో ఒళ్లంతా బురద పూసే నీటి గుంటలు తప్ప పెరుగుతున్న జనాభాకనుగుణంగా మౌలిక వసతుల్లో మార్పులుండటం లేదు. 'నా నగరాన్ని మహాసముద్రంలో చేపల్లా నిండిపోనీ జనంతో' అంటాడు కులీ కుతుబ్‌షా నాలుగు శతాబ్దాల మహానగరం హైదరాబాద్‌ను ఉద్దేశించి. పరిధిని మించి పెరిగిన జనాభాకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించలేకఇప్పుడు తలబాదుకుంటున్నారు. మిగతా నగరాల పరిస్థితి కూడా దీనికి భిన్నంగా ఏమీ లేదు. అభివృద్ధి చెందిన దేశాల్లో బహిరంగంగా చెత్తవేయడం నేరం. కానీ, మన దేశంలో పట్టించుకునే నాధుడే లేడు. 'మహానగరాన్ని నిర్మించిన/ నిర్మిస్తున్న మనుష్యుల/ మమతలు తినేసిన ఉప్పుగాలి/ అంతశ్చైతన్యాన్ని అంతం చేసి నవ్వుకున్న నగరం/ పెరుగుతూంది/ నిశ్చయంగా విస్తరిస్తూంది' అంటారు కవి నిఖిలేశ్వర్. ఆధునిక సాంకేతికతను ఉపయోగించుకోవాలి. ప్రజలకు అవగాహన కల్పించాలి. పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలి. ప్రకృతి వనరులను కార్పొరేట్ శక్తులు చెరపట్టకుండా కాపాడుకోవాలి. అప్పుడే మన మహానగరాలు విశ్వనగరాలుగా శిరమెత్తుతాయి.

# రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం లక్ష్యం





**-రైతుకు ఏ కష్టం వచ్చినా అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుంది**

**-మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్**

**కేసముద్రం , నవంబర్ 17,(తరంగాలు):** రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం లక్ష్యం అని,రైతుకు ఏ కష్టం వచ్చినా అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ అన్నారు.కేసముద్రం మండలంలోని కలువల, కేసముద్రం విలేజ్, మహమూద్ పట్నం,ఇనుగుర్తి మండలంలోని రాములు తండాలో కేసముద్రం సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను మహబూబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటే రైతుల ప్రభుత్వం గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఏకకాలంలో ఒక లక్ష రూపాయలను రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి ఉంది.అదేవిధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



సాధ్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రెండు లక్షల రుణమాఫీని ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకారంగా రైతులకు 18 వేల కోట్లతో రుణమావి చేయగా మిగిలిన రైతులకు 13 వేల కోట్లను డిసెంబర్ 30 తారీఖు లోపు మంజూరు చేసి రుణమాఫీ చేయడం జరుగుతుందని ముఖ్యమంత్రి చెప్పడం జరిగింది. అదేవిధంగా సన్నధాన్యానికి బోనస్ కింద క్వింటాకు 500 రూపాయలు ఇస్తానని మేనిఫెస్టో చెప్పిన ప్రకారంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో విక్రయించిన రైతులకుఇవ్వడం జరుగుతుందని. 20 కింటాలు ధాన్యం దిగుబడి వస్తే రైతుకు ఒక ఎకరానికి పదివేల రూపాయలు బోనస్ గా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇవ్వడం జరుగుతుందని ఇంతకన్నా రైతు ఆర్థిక ఎదుగుదలకు కృషి చేసేదే కాంగ్రెస్ ప్రభుత్వం అని చెప్పక తప్పదు.ఈ కార్యక్రమంలో కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, చైర్మన్లు రంగారావు,దీకొండ వెంకన్న,సింగిల్ విండో వైస్ చైర్మన్లు అంబటి మహేందర్ రెడ్డి, అల్లం నాగేశ్వరరావు, బండారు వెంకన్న,బండారు దయాకర్, సింగిల్ విండో డైరెక్టర్లు బీరం గోపాల్ రెడ్డి,శ్రీనివాస్, బొడ్డు లక్ష్మి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అయుబ్ ఖాన్,యాదగిరి,గండి శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి గంట అశోక్ రెడ్డి,అగ్రికల్చర్ ఆఫీసర్ వెంకన్న, ఎంపీడీవో,ఇన్చార్జి తాసిల్దార్ ఎర్రయ్య, సీఈఓ వెంకటాచలం,కేసముద్రం విలేజ్ గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కత్తెరసాల శ్రీనివాస్,మాసాడి శ్రీనివాస్ బైరు వెంకన్న కీర్తి సంపత్ గుండు లక్ష్మీనారాయణ బోళ్ల గట్టయ్య యనమల మహేందర్ ,మహమూద్ పట్నం గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు మిట్ట గడుపుల యాకూబ్, భుఖ్యరం తండా గ్రామ పార్టీ అధ్యక్షులు జాటోత్ రమేష్,తౌర్య తండా గ్రామ పార్టీ అధ్యక్షులు గూగు లోతు రాము పలు గ్రామాల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## నాణ్యత కలిగిన మేలు రకం విత్తనాలను రైతులు వినియోగించాలి.

**ఎమ్మెల్యే డా. భూక్య మురళీ నాయక్.**



**కేసముద్రం,నవంబర్ 17,( తరంగాలు):** రైతులు మేలు రకం నాణ్యత కలిగిన విత్తనాలను వాడడం ద్వారా మంచి దిగుబడులు సాధించవచ్చని మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీ నాయక్ అన్నారు. ఆదివారం కల్వల గ్రామంలో నిర్వహించిన అంకూర్ సీడ్స్ వారి క్షేత్ర ప్రదర్శనకు హాజరై అంకూర్ వారి పద్మ రకం వరి ధాన్యాన్ని సాగుచేసిన రైతు పెద్దారపు శ్రీనివాస్ ను ప్రత్యేకంగా అభినందించారు.వరి, మొక్కజొన్న పంటలకు నాణ్యమైన విత్తనాలను రైతులకు అందేలా చేస్తున్న అంకుర్ కంపెనీ ప్రతినిధులు, డిస్ట్రిబ్యూటర్ లను అభినందనలు తెలిపారు. అంకూర్ పద్మ రకం చాలా మంచి విత్తనమని,అన్ని రకాల వాతావరణ పరిస్థితులను తట్టుకుని,పీలికలు ఎక్కువగా వచ్చి రైతుకు అధిక దిగబడి వస్తుందని కంపెనీ ప్రతినిధి గండి శ్రీనివాస్ తెలిపారు. రైతులకు మంచి దిగుబడి రావాలంటే పద్మనే పెట్టుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గంటా సంజీవరెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్లు అంబటి మహేందర్ రెడ్డి , అల్లం నాగేశ్వరరావు , అగ్రికల్చర్ ఆఫీసర్ వెంకన్న, కంపెనీ సీనియర్ సేల్స్ మేనేజర్ నాగేంద్రబాబు, కంపెనీ డిస్ట్రిబ్యూటర్ ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి,కంపెనీ ప్రతినిధి గండి శ్రీనివాస్, రైతులు గంట రామ్మోహన్ రెడ్డి, బాలకృష్ణారెడ్డి,కొంతం శ్రీనివాస్, పెద్దగాని రవి, బొడ్డు బిక్షం, మేక వెంకట్ రెడ్డి, కొమ్మాల దేవేందర్ రెడ్డి, జల్లే లచ్చయ్య,దయ్యాల యాకన్న, కందిపాటి శ్యామ్, వేముల మల్లేశం రైతులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం సహాయ కార్యదర్శిగా డాక్టర్ మామిడాల నారాయణ

**జఫర్గడ్ నవంబర్17(తరంగాలు):** తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం సహాయ కార్యదర్శిగా జనగామ జిల్లా జఫర్గడ్ మండల కేంద్రానికి చెందిన డాక్టర్ మామిడాల సోమనారాయణ ను నియమిస్తూ శనివారం రోజు రాష్ట్ర అధ్యక్షులు వల్లకాటి రాజ్ కుమార్ హైదరాబాద్ పద్మశాలి మీటింగ్లో ప్రకటించి ఉత్తర్వులు జారీ చేస్తూ నియామక పత్రం అందివ్వడం ఇవ్వడం జరిగినది. ఈ సందర్భముగా డాక్టర్ మామిడాల సోమనారాయణ మాట్లాడుతూ పద్మశాలి చేనేత కార్మికుల అభివృద్ధి కాంక్షిస్తూ నిరంతరం అభివృద్ధి కొరకు కృషి చేస్తూ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో పద్మశాలి కులస్తులు పోటీ చేయుటకు అందరిని సిద్ధం చేస్తానని తెలిపారు. తన నియామకానికి కృషిచేసి సహకరించిన రాష్ట్ర కమిటీ వర్గానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



# ఇచ్చిన హామీలు అమలయ్యేంతవరకు పోరాడుదాం

**-సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకుడు గుర్రం అచ్చయ్య**

**పాలేరు ఆర్సీ,నవంబర్17(తరంగాలు):** రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి సంవత్సరం కావస్తున్న ఇప్పటివరకు 6 గ్యారంటీలు అమలు చేయలేదని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంద రాష్ట్ర నాయకులు గుర్రం అచ్చయ్య విమర్శించారు.ఆదివారం పిండిప్రోలు గ్రామంలో పార్టీ డివిజన్ నాయకుడు పులుగుజు వెంకటస్వామి అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల జనరల్ బాడీ లో గుర్రం అచ్చయ్య మాట్లాడుతూ కెసిఆర్ నిరంకుశ పాలన పోయి కాంగ్రెస్ పాలన వచ్చింది. కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి ఎన్నో వాగ్దానాలను చేసింది.6 గ్యారంటీలు ఇంకా ఎన్నో హామీలు మేనిఫెస్టోలో ఉన్నాయి.అరులైన ప్రతి ఒక్కరికి తెల్ల రేషన్ కార్డు ఇవ్వాలని,వ్యవసాయ కార్మికులకు ప్రకటించిన 12000 రూపాయల జీవనభృతి వెంటనే అమలు చేయాలని,రైతాంగ రుణాలు రద్దు చేసి కొత్త రుణాలు ఇవ్వాలని,అరులైన వారందరికీ ప్రభుత్వ హామీ ప్రకారం 4016 ఇవ్వాలని,ఇళ్ల స్థలాలుఇండ్లు




10 లక్షలు ఇవ్వాలని. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆర్గారంటీలు అమలు అయ్యేంతవరకు పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పాలేరు డివిజన్ కార్యదర్శి బందెల వెంకయ్య,జిల్లా నాయకుడు కమ్మ కోమటి నాగేశ్వరరావు, ఏఐపీకేఎస్ ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి కోలేటి నాగేశ్వరరావు,ఏఐపీకేఎంఎస్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తిమ్మిడి హనుమంతరావు. మాస్ లైన్ తిరుమలయపాలెం మండల కార్యదర్శి సోమనపల్లి వెంకటేశ్వర్లు. అరుణోదయ రాష్ట్ర నాయకుడు ఆరంపల వెంకన్న, మండల నాయకులు మీగడ సత్యం,గోకినపల్లి సరోజన జయమ్మ,పద్మ, వెంకటమ్మ, నరేష్,నరసయ్య,మాజీ ఎంపీటీసీ తమ్మి వెంకటేశ్వర్లు. సైదులు,వీరబాబు,మల్లయ్య. నరేష్, చిరంజీవి, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## బాధితులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి



**పాలేరు ఆర్సీ,నవంబర్ 17(తరంగాలు):** ఇటీవల ప్రమాదాలు గురైన కూసుమంచి మండలం కోక్యతండా బిఆర్ఎస్ నాయకులు రాజేష్ తో పాటు మాజీ సర్పంచ్ మోహన్ కుమారుడిని మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి పరామర్శించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు వేముల వీరయ్య,ఆసిఫ్ పాషా మాజీ డిసిసి డైరెక్టర్ ఇంటూరి శేఖర్, మాజీ జెడ్పిటిసి వడ్త్యా రామచంద్రనాయక్, జిల్లా నాయకులు మాల్లీడి వెంకన్న, సోషల్ మీడియా అధ్యక్షుడు బాలకృష్ణ, ఎస్ సి సెల్ గోపే రాము,బీసీ సెల్ నూకల మల్లయ్య,మక్కపల్లి రామకృష్ణ యాదవ్, మొక్కపల్లి రామకృష్ణ యాదవ్ ,పడిశాల గోపి, గ్రామ శాఖ సైదులు, జగిత్యా నాయక్ , వడ్త్యా రవి,వడ్త్యా వెంకన్న, ఉపేందర్, శ్రీను, దాసరి వెంకన్న,భీముడు, నాగేశ్వరరావు,యాత్రానాగుల వెంకటి,రమేష్ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# నేడు ఇందిరా మహిళా శక్తి మేళ ప్రారంభం

**-వివిధ రకాల సౌందర్య ఉత్పత్తులు, కంప్యూటర్ ఎంబ్రాయిడరి,చేనేత వస్త్రాలు,ఫుడ్ స్టాల్స్ ఏర్పాటు**

**-స్వశక్తి మహిళలకు అండగా నిలవాలి**

**-వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా**

**వరంగల్ ప్రతినిధి,నవంబర్ 17 (తరంగాలు):** నేడు (సోమవారం ఉదయం 11 గంటలకు) హనుమకొండ ఆర్ట్స్ కాలేజీ మైదానంలో ఇందిరా మహిళా శక్తి మేళాను జిల్లా మంత్రి ప్రారంభించనున్నారని ఈ మేళాను జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ఆదివారం ఒక ప్రకటనలో కోరారు.ఈ మేళా లో వరంగల్, హన్మకొండ లతో పాటు పలు ప్రాంతాల




చేనేత వస్త్రాలు, వివిధ సౌందర్య ఉత్పత్తులు ప్రదర్శిస్తారని, ఇందులో చేనేత వస్త్రాలతో పాటు వివిధ రకాల సౌందర్య ఉత్పత్తులు,పసుపు మసాలా ఉత్పత్తులు, మహిళల వస్త్రాలపై కంప్యూటర్ ఎంబ్రాయిడరీ వర్క్, కొబ్బరి, పల్లీలు, నువ్వులు,సన్ ఫ్లవర్ స్వచ్ఛమైన నూనె వివాహమైనా, గృహప్రవేశమైనా అవసరమయ్యే ఐరేని, బోనాల కుండలు ఈ మేళాలో విక్రయించనున్నారని అన్నారు.మహిళా స్వశక్తి సంఘాల సభ్యులచే తయారయ్యే విభిన్న ఉత్పత్తుల గురించి తెలుసుకునే ఒక గొప్ప అవకాశమని పేర్కొన్నారు. సోమవారం ఉదయం 11 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు ఈ మేళా కొనసాగుతుందని, వరంగల్, హన్మకొండ జిల్లాలలోని ప్రజలందరూ ఈ మేళాను సందర్శించి నాణ్యమైన ఉత్పత్తులను పెద్ద ఎత్తున కొనుగోలు చేసి, తద్వారా చేనేత పరిశ్రమ, వివిధ రకాల సౌందర్య ఉత్పత్తులను ఆదరించాలని కలెక్టర్ కోరారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

**–ఉమ్మడి నల్గొండ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ యం.సి కోటిరెడ్డి**



**మిర్యాలగూడ ఆర్సీ,నవంబర్ 17 (తరంగాలు):** మిర్యాలగూడ నియోజకవర్గం పరిధిలోనీ పలు మండలాలకు చెందిన 12మంది లబ్ధిదారులకు 03 లక్షల 25 వేల 500 రూపాయల విలువగల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను మిర్యాలగూడ పట్టణం హౌసింగ్ బోర్డులోని ఎమ్మెల్సీ క్యాంపు కార్యాలయంలో ఉమ్మడి నల్గొండ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ యం.సి కోటిరెడ్డి చెక్కుల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస రెడ్డి, దామరచర్ల మాజీ జెడ్పిటిసి లలిత హతిరామ్ నాయక్, కౌన్సిలర్లు తిరుమలగిరి వజ్ర ,భీమ్లా నాయక్, కేజేఆర్ కాలనీ తాజా మాజీ ఎంపీటీసీ వీర నాయక్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సదాశివ ఫెర్టిలైజర్ షాపును ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య





**నవంబర్17(తరంగాలు):** రామన్నపేట పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా దగ్గర శోభనాద్రిపురం గ్రామానికి చెందిన ముక్కామల సత్తయ్య నూతనంగా ఫర్టిలైజర్ షాప్ ని ఏర్పాటు చేయడం జరిగింది. అట్టి షాపును మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఓపెనింగ్ చేసి, రైతులకు నాణ్యమైన విత్తనాలు అందియాలని, అన్ని రకాల ఎరువులను రైతులకు అందుబాటులో ఉంచాలని, రైతులకు అన్ని రకాల సేవలు అందించాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం. మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్. మాజీ రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు బొక్క మాధవరెడ్డి. మాజీ ఎంపీటీసీలు వేమవరం సుధీర్ బాబు,సాల్వేర్ అశోక్. గొరిగె నరసింహ. నాయకులు కన్నెబోయిన బలరాం, బత్తుల వెంకన్న, మిర్యాల మల్లేశం, లవణం రాము, రామిని లక్ష్మణ్, బాలగోని శివ, బొడ్డు ఆల్లయ్య, గంగుల రాఘవరెడ్డి, ముక్కామల నరేందర్, ఆవుల శ్రీధర్, జాడ అమరేందర్ రెడ్డి, బాసాని రాజు, బుర్ర శ్రీశైలం, కళ్లెం స్వామి, మంద ఉదయ్, కర్రె శీను, తాడూరి శీను, తదితరులు పాల్గొనడం జరిగింది.

# మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో నారాయణఖేడ్ ఎంఐఎం అధ్యక్షులు మోహీద్ పటేల్



**నారాయణఖేడ్ నవంబర్17(తరంగాలు):** సంగారెడ్డి జిల్లా మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ఎంఐఎం పార్టీకి మద్దతుగా నారాయణఖేడ్ ఎంఐఎం అధ్యక్షులు, న్యాయవాది మోహీద్ పటేల్ ఆదివారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎంఐఎం కుల, మతాలకు అతీతంగా పనిచేస్తుందని, ప్రజలు ఈ ఎన్నికల్లో ఎంఐఎం వైపే చూస్తున్నారని చెప్పారు. మహారాష్ట్రలోని నాందేడ్ దక్షిణ నియోజకవర్గ అభివృద్ధి ఎంఐఎం పార్టీతోనే సాధ్యమవుతుందని మోహీద్ పటేల్ పేర్కొన్నారు. నాందేడ్ దక్షిణ నియోజకవర్గ ప్రజలు ఎంఐఎం అభ్యర్థి సయ్యద్ మోయిన్‌ను గాలిపటం గుర్తుకు తమ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి





**-మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య**

**వర్ధన్నపేట ప్రతినిధి, నవంబర్17(తరంగాలు):** రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య కోరారు.ఆదివారం వర్ధన్నపేట మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన పంటకు ప్రజా ప్రభుత్వం మద్దతు ధర కల్పిస్తుందని,రైతులు దళారులను ఆశ్రయించకుండా తమ ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించి అధిక రాబడిని పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ,జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్,పిఏసిఎస్ సీఈఓ అలుగునూరి వెంకటయ్య,డైరెక్టర్ మహేందర్ రావు,స్థానిక కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యా వ్యవస్థతోనే పేద విద్యార్థుల బంగారు భవిష్యత్తు

**–హైదరాబాద్ మెట్రోపాలిటన్ జలమండలి మేనేజర్ సంతోష్ కుమార్**





**నారాయణఖేడ్ నవంబర్17(తరంగాలు):** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రస్తుత సమాజంలో అత్యున్నత స్థాయిలో ఉన్న అధికారులంతా ప్రభుత్వ బడుల్లోనే చదివారని అలాంటి ప్రభుత్వ బడులు పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు బంగారు భవిష్యత్తును అందిస్తుందని హైదరాబాద్ మెట్రోపాలిటన్ జలమండలి మేనేజర్ సంతోష్ కుమార్ అన్నారు. ఆదివారం నాడు జడ్.పి.హెచ్.ఎస్ నారాయణఖేడ్ పాఠశాల క్రీడాకారులను ప్రోత్సహించుటకు గాను కబడ్డీ ఖో ఖో వాలీబాల్ 80 మంది క్రీడాకారులకు లక్ష రూపాయల విలువగల స్పోర్ట్స్ డ్రెస్ లను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పాఠశాలలో తన తల్లి కళావతి మొదటి విద్యార్థిగా పదవ తరగతి తర్వాత ఇదే పాఠశాల ఉపాధ్యాయురాలుగా పనిచేయడం అలాంటి పాఠశాలకు నా వంతు సహకారం అందించడం అదృష్టం అన్నారు. గత కొంతకాలంగా ఈ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు మన్మథ కిషోర్, చంద్రశేఖర్ ఆచార్యుల విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం మౌలిక వసతుల సదుపాయన కోసం వారు చేస్తున్న కృషిని అభినందిస్తున్నానన్నారు. నారాయణఖేడ్ ప్రాంతంలోనే ఈ పాఠశాలకు ప్రత్యేక గుర్తింపు ఉందని ప్రతి ఒక్కరు ఈ ప్రభుత్వ బడి అభివృద్ధి కోసం విరివిగా దాతలు ముందుకు రావాలని వారు కోరారు. సమీప భవిష్యత్తులో తనవంతుగా మరోసారి పాఠశాలకు తన సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థి పూర్వ ఉపాధ్యాయురాలు కళావతి విద్యార్థుల కోసం ?5వేల నగదును అందజేసి పదవ తరగతిలో అత్యుత్తమ ఫలితాలు తెచ్చుకున్న విద్యార్థులకు తనవంతు సహకారాన్ని అందిస్తానన్నారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మన్మథ కిషోర్ లైన్స్ క్లబ్ అధ్యక్షులు వెంకట్రావు సభ్యులు చంద్రశేఖర్ ఆచార్య, జైపాల్ రెడ్డి, రాజయ్య, రాజశేఖర్, సంగ్రామ్ గురునాథ్, తదితరులు పాల్గొన్నారు.

# 33వ డివిజన్లోని 5వ ఇంక్లైన్ సమీపంలోని కల్వర్టు శిదిలావస్థకు చేరుకొని ప్రజలకు ప్రమాదకరంగా మారింది.

**–ప్రజలకు ఎలాంటి ప్రమాదం జరగక ముందే నూతన కల్వర్టు నిర్మించాలి, కల్వర్టును సందర్శించి, ఇన్చార్జి కమిషనర్ అరుణ శ్రీ దృష్టికి తీసుకెళ్లిన మద్దెల దినేష్,,**



**గోదావరిఖని నవంబర్17(తరంగాలు):** గోదావరిఖనిప్రాంతంలోని రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని 33వ డివిజన్లో5వ ఇంక్లైన్ సమీపంలో ఒక కల్వర్టు శిథిలావస్థకు చేరిచాల ప్రమదకరంగా మారిందని,డి హెచ్ పి ఎస్ జిల్లా కన్వీనర్ మద్దెలదినేష్, పేర్కొన్నారు. ఆదివారంరోజున స్థానిక 33వ డివిజన్లోని, ఐదవ ఇంక్లైన్,సమీపంలో మజీద్, కాంప్లెక్స్, ప్రక్కన కల్వర్టు పూర్తిగా శిథిలావస్థకు చేరుకొని కూలిపోయిన కల్వర్టు నుమద్దెల దినేష్ సందర్శించిస్థానిక నగరపాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ అరుణ శ్రీదృష్టికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు. అనంతరం మాట్లాడుతూ స్థానిక ప్రజలు అనేక రోజులనుండిఅటు వైపునుండ వెళ్ళాలంటే వాహనదారులు కానీ పాదచారులుకానీ జంకుతున్నారని,అది ఎప్పుడు కూలిపోతుందో తెలియదని, డివిజన్లో రోజువందలాది మంది ప్రజలుఇదే రహదారి వెంట కల్వర్టును మిది నుండే వాహనదారులు, పాదచారులు వెళ్తుంటారన్నారు. కల్వర్టు క్రింద అతి పెద్ద మోరి ఉన్నందున ఎప్పుడుఎలాంటి ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితి ఉందన్నారు.నూతన కల్వర్టు నిర్మించకపోతే భారి ప్రమాదం తప్పదని ప్రజలకు ప్రాణ నష్టం జరుగుతుందని, కావున ప్రజల సౌకర్యార్థం కొరకు ఎలాంటి ప్రమాదం జరగకముందే శిథిలావస్థకు చేరిన కల్వర్ట్ 33వ డివిజన్ ప్రజలను దృష్టిలో పెట్టుకొని త్వరితగతిన కల్వర్టు నిర్మించాలని దినేష్ అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇంచార్జ్ కమిషనర్ అరుణశ్రీ నికోరడం జరిగిందని దినేష్ తెలిపారు. అరుణ శ్రీ దృష్టికి తీసుకువెళ్లిన వెంటనేసంబంధించిన అధికారులకు ఆదేశాలు జారీచేసి కాంట్రాక్టర్ను పంపించడం జరిగిందని త్వరలో కల్వర్టును నిర్మిస్తామని ఇంచార్జ్ కమిషనర్, హామీఇవ్వడం జరిగిందన్నారు.

జాతీయ దిన పత్రిక తరంగాలు RNI . TELTEL / 2022 / 83463 Tharangalu Daily News Paper

# సమగ్ర కుటుంబ సర్వే పై అధికారులతో చర్చించిన బండి రమేష్

**కూకట్ పల్లి నవంబర్17(తరంగాలు):**
కూకట్ పల్లి నియోజకవర్గం లో జరుగుతున్న సమగ్ర కుటుంబ సర్వే పై నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ శనివారం పార్టీ నాయకులతోను ఆటు అధికారులతోనూ చర్చించారు. ముందుగా బాలానగర్లోని పార్టీ కార్యాలయంలో బ్లాక్ అధ్యక్షులు డివిజన్ అధ్యక్షులు మహిళా అధ్యక్షులు యూత్ కాంగ్రెస్ నాయకులతో సమగ్ర సర్వేపై విపులంగా చర్చించారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కార్యక్రమం కావడంతో సమగ్రసర్వే విజయవంతం కావడానికి పార్టీ పరంగా తీసుకోవాల్సిన చర్యలను ఆయన నాయకులకు కార్యకర్తలకు వివరించారు సర్వేను విజయవంతం చేయడానికి అవసరమైన సందర్భంలో పార్టీ కార్యకర్తలు అధికారులకు సహకరించాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువు మేరకు గడువు లోపల అధికారులు పూర్తిచేసేలా చూడాలని



దిశానిర్దేశం చేశారు. అనంతరం కులగణన పై సర్వే నిర్వహిస్తున్న అధికారులతో బాలానగర్లోని వార్డు కార్యాలయంలో రమేష్ సమీక్ష సమావేశం నిర్వహించారు సర్వే కోసం ఇంటింటికి వెళ్ళినప్పుడు అధికారులు ఎదుర్కొంటున్న సమస్యలపై అక్కడ పడుతున్న సమయం, ప్రజల నుంచి ఎలాంటి సహకారం అందుతుంది అన్నదానిపై అధికారులతో రమేష్ చర్చించారు. ప్రజల నుంచి సరైన స్పందన ఉంటుందా లేదా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు సమగ్ర సర్వేపై ప్రజల్లో అవగాహన కోసం ఏమైనా చర్యలు తీసుకోవాల్సి ఉందా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళ నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

## కమిటీ హాల్ ను ప్రారంభించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



**శేరిలింగంపల్లి నవంబర్17(తరంగాలు):**
అల్విన్ కాలనీ 124 డివిజన్ పరిధిలోని ఉజ్జయిని మహంకాళి నగర్ లో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్ భవనాన్ని డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ గా మాట్లాడుతూ కమిటీ హాల్ కాలనీలోని చిన్న చిన్న ఫంక్షన్లు జరుపుకోవడానికి, సమావేశాలు నిర్వహించుకోవడానికి కమిటీ హాల్ కాలనీ ప్రజలకు ఉపయోగపడుతుందని అన్నారు. కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, సి.ఎచ్ అశోక్, సిరిగిరి రాము, వెంకట్, ఎనుగంటి శ్రీనివాస్, ఆర్.వి రమణ, కె.పాండు, సైదులు, కె.చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## వనభోజనాల కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు





**శేరిలింగంపల్లి నవంబర్17(తరంగాలు):**
వివేకానంద నగర్ డివిజన్లో వాకర్స్ అసోసియేషన్ విజయ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ ఆర్ట్ అండ్ బార్ ఆధ్వర్యంలో పటేల్ కుంట పార్క్ లో వివేకానంద నగర్ అపార్ట్మెంట్స్ అసోసియేషన్ వారు కార్తీక మాసం సందర్భంగా ఏర్పాటుచేసిన పూజా కార్యక్రమం, వనభోజనాల కార్యక్రమంలో కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు పాల్గొన్నారు.

## ఇంటింటా కొనసాగుతున్న సమగ్ర సర్వే



**జోగులాంబ గద్వాల జిల్లా నవంబర్17(తరంగాలు):**
ధరూర్ మండలంలో ఇంటింటి సమగ్ర సర్వే ముమ్మరంగా కొనసాగుతుంది. అందులో భాగంగా ఎన్యుమరేటర్లు ఇళ్ల వద్దకు వెళ్లి ప్రత్యేకంగా వివరాలు సేకరిస్తున్నారు. ముందుగా హౌస్ స్టిక్ చేసి గుర్తించిన ఇళ్ల వద్దకు వెళ్లి సమగ్రంగా వివరాలు సేకరిస్తున్నారు. అందులో భాగంగా ఆదివారం మండల వ్యాప్తంగా ఆయా గ్రామాలలో ఎన్యుమరేటర్ లు వివరాలు సేకరించారు. అందులో భాగంగా దరూర్ మండల కేంద్రం లో ఎన్యుమరేటర్ రేవతి ఆద్వర్యంలో వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఇంటింటా తిరిగి కుటుంబాలకు సంబందించిన సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులతో పాటు వివిధ వివరాలను పక్కాగా నమోదు చేసినట్లు వివరించారు. ఉద్యోగ, ఉపాధి, తదితర వివరాలను పక్కాగా నమోదు చేయడం జరుగుతుందన్నారు.

## సీడ్ పత్తి రైతుల సమస్యల పరిష్కారానికై త్వరలో కార్యాచరణ

-రైతులపై మధ్యవర్తుల మరియు కంపెనీల దోపిడిని అరికట్టాలి

-నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్



**జోగులాంబ గద్వాల జిల్లా నవంబర్17(తరంగాలు):**
జిల్లాలో అత్యధికంగా విత్తన పత్తిని సాగు చేస్తున్నటువంటి రైతులపై ఆర్గనైజర్ల, కంపెనీల దోపిడీ ఎక్కువైందని వెంటనే దీన్ని అరికట్టకపోతే త్వరలో ఉద్యమ కార్యచరణ చేపడుతున్నట్లు నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ రంజిత్ కుమార్ అన్నారు. ఆదివారం గద్వాలలో నిర్వహించిన సీడ్ పత్తి రైతుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...
గతంలో ఆర్గనైజర్లు జీ.వో.టి ఫలితాలకై కేవలం శాంపిల్ మాత్రమే తీసుకెళ్లే వారని, సీడ్ సర్టిఫికేషన్ అధికారి పర్యవేక్షణలో మాత్రమే శాంపిల్ తీయాలని, వారి ఆధీనంలోనే విత్తనపత్తి ఉండాలని జీవోటి ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించిన పిదప కంపెనీలు మిగతా విత్తన పత్తి గింజలను తీసుకెళ్లాలని అన్నారు. అలాగే ఆర్గనైజర్లు జిన్నింగ్ పేరిట,ఇన్సూరెన్స్ పేరిట రైతులపై అధిక దోపిడి కి గురి చేస్తున్నారని సీ.సీ.ఐ నార్మ్స్ ప్రకారం కాకుండా అధిక జిన్నింగ్ చార్జీలు వసూలు చేస్తున్నారని, కేవలం లింటు సీడ్ కు మాత్రమే జిన్నింగ్ చార్జీలు వసూలు చేయాలని డిమాండ్ చేశారు. దూదిని రైతుల సమక్షంలోనే తూకం వేయాలని పెరిగిన పెట్టుబడి ప్రకారం ప్యాకెట్ పై రేట్లు పెంచాలని త్వరలో ఈ సమస్యల పరిష్కారానికై కార్యచరణ చేపడుతున్నట్లు అలాగే ఉన్నతాధికారుల దృష్టికి ఈ సమస్యల పరిష్కారానికై వారి దృష్టికి తీసుకెళ్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, నాయకులు శ్రీనివాస్ యాదవ్, లవన్న, విష్ణు రంగస్వామి, చిన్న రాముడు, జమ్మన్న, ఆశన్న, బలిజరాజు, గుండన్న, ఉప్పరి కృష్ణ, రమేష్, నాగర్ దొడ్డి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో ఘనంగా కవి సమ్మేళనం



**జోగులాంబ గద్వాల జిల్లా నవంబర్17(తరంగాలు):**
57వ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా ఆదివారం గద్వాల గ్రంథాలయ శాఖ కార్యాలయంలో గ్రంథాలయ చైర్మన్ నీలి శ్రీనివాసులు అధ్యక్షతన కవి సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు.ముఖ్య అతిథులుగా విశ్రాంత తెలుగు పండితులు రామ్మోహన్ రావు హాజరయ్యారు. ఈ కవి సమ్మేళనంలో గ్రంథాలయ ప్రాముఖ్యత విశేషాలు గద్వాల వైభవం గూర్చి కవులు పద్య వచన కవిత పాట రూపాలలో గానం చేశారు. ఈ సందర్భంగా వారణాసి నాగేశ్వర చారి రచించబడిన శ్రీ సత్యనారాయణ స్వామి వ్రత గ్రంధాన్ని గ్రంథాలయ జిల్లా చైర్మన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గద్వాల గ్రంధాలయంలో విద్యార్థుల అన్ని సౌకర్యాలు కల్పిస్తామని పోటీ పరీక్షలు రాసే విద్యార్థులకు అన్ని కాంపిటేటివ్ పుస్తకాలు అందుబాటులో ఉంచుతామని, భవిష్యత్తులో ఇలాంటి కవి సమ్మేళనాలు ఘనంగా నిర్వహిస్తామని చైర్మన్ తెలిపారు. గద్వాల అంటేనే విద్వత్ అని పేరు ఆ పేరుకు తగ్గట్టుగా గద్వాలలో విద్యుత్ గద్వాలకు ఆ పేరు తిరిగి వచ్చేటట్లు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ రామాంజనేయులు, జిల్లా సాహిత్య కళావేదిక అధ్యక్షులు వారణాసి నాగేశ్వర చారి, ప్రధాన కార్యదర్శి పవన్ కుమార్, కవులు కిషోర్ కుమార్, అనిమి రెడ్డి, రాజేష్, మనోజ్ దోత్రే, షరీఫ్, గోసాయి వేణు, కుమారి మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## వనభోజనాలు మనలో ఐక్యతను, సామాజిక స్పృహను పెంపొందిస్తాయి

-ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ నవంబర్17(తరంగాలు):**
నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి ప్రగతి నగర్ కమాన్ వద్ద నిర్వహించిన 17వ కాపు కార్తీక వనభోజన మహోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ వనభోజనాలు కుల బాంధవులలో ఐక్యతను, సామాజిక స్పృహను పెంపొందిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, జిహెచ్ఎంసికి చెందిన కార్పొరేటర్లు, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

## ఐక్యతకు ప్రతీక కార్తీకమాస వనభోజనాలు

-ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ నవంబర్17(తరంగాలు):**
హెచ్ఎంటి కాలనీలో వీఎమ్ఆర్ కాపు సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్తిక వనభోజన మహోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారు మాట్లాడుతూ కార్తీక వనభోజనాలు ఐక్యతకు ప్రతీక అని అన్నారు. కాపు కులస్తుల అభివృద్ధికి తాను శాయశక్తుల కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాపు సేవాసమితి అధ్యక్ష, కార్యదర్శులు, సంఘ సభ్యులు, కుల బాంధవులు తదితరులు పాల్గొన్నారు.

## తక్ష్ డెంటల్ హబ్ హాస్పిటల్ ను ప్రారంభించిన ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు, డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్





**నవంబర్17(తరంగాలు):**
నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో బాచుపల్లి మల్లంపేట్ రోడ్ లో నూతనంగా ఏర్పాటుచేసిన తక్ష్ డెంటల్ హబ్ డెంటల్ హాస్పిటల్ ను మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు, స్థానిక డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అత్యాధునిక వసతులతో ఏర్పాటుచేసిన ఈ హాస్పిటల్ ప్రజాసేవయే పరమావధిగా పనిచేస్తూ దినదినాభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ నిర్వాహకులు డ్. సుమ రోహిత్ ,కోర్పరేటర్ విజయలక్ష్మి, సీనియర్ నాయకులు సుబ్బారావు, నాయకులు సంతోష్ రెడ్డి, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు Tharangalu Daily News Paper

# ఇందిరమ్మ రాజ్యస్థాపనే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యం

**-పదేళ్ల నియంతృత్వ పాలనలో విధ్వంసానికి గురైన తెలంగాణ**
**-ప్రజా శ్రేయస్సు,ప్రజా వికాసమే లక్ష్యంగా సాగుతున్న ప్రజా పాలన**
**-బిజెపి,బిఆర్ఎస్ పార్టీలు చీకటి మిత్రులు**
**-ప్రజలకిచ్చిన ఆరు గ్యారెంటీల అమలులో సీఎం రేవంత్ పాత్ర కీలకం**
**-19 న నిర్వహించే ప్రజా పాలన విజయోత్సవ సభకు తరలిరావాలి**
**-వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**



**వర్ధన్నపేట ప్రతినిధి, నవంబర్17(తరంగాలు):** బిఆర్ఎస్ పదేళ్ల నియంతృత్వ పాలనలో తెలంగాణ రాష్ట్రం వందేళ్ల విధ్వంసానికి గురైందని,ఈ నియంతృత్వ పాలనకు తెలంగాణ ప్రజలు చరమగీతం పాడి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకొని నేడు ప్రజలంతా సంతోషంగా వుంటున్నారని వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు అన్నారు.ఆదివారం వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ,టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవిందర్ రావులతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం డిసెంబర్ 7తో సంవత్సరం కావస్తున్న సందర్భంగా హనుమకొండ లోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ప్రజా పాలన విజయోత్సవ సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ సభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్,మంత్రులు, పార్టీ ప్రతినిధులు,ఎమ్మెల్యేలు హాజరుకానున్నారని తెలిపారు.ప్రజా పాలన విజయోత్సవ సభకు ఉక్కు మహిళా దేశ తొలి మహిళా ప్రధాని ఇందిరా గాంధీ పేరుతో ఇందిరా మహిళా శక్తి సభా ప్రాంగణంగా నామకరణం చేయడం జరిగిందన్నారు.కాంగ్రెస్ మాట ఇస్తే తప్పదని బిఆర్ఎస్ పార్టీలా మాటల ప్రభుత్వం కాదని కాంగ్రెస్ ప్రభుత్వం చేతల ప్రభుత్వమని అన్నారు. బిఆర్ఎస్, బిజెపి నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం పై మహిళా మంత్రులను సైతం అసభ్య పదజాలంతో మాట్లాడుతున్నారని,అధికారం కోల్పోయి మతిభ్రమించి మాట్లాడుతున్నారని,అలాంటి వాటిని ఎప్పటికప్పుడు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.బిజెపి,బిఆర్ఎస్ పార్టీలు చీకటి మిత్రులని అందులో భాగంగానే బిజెపి,బిఆర్ఎస్ నేతలు ప్రభుత్వం పై ఏదో ఒక విధంగా అబద్దాలు ప్రచారం చేయడమేనని అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఆరు గ్యారెంటీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజా సంక్షేమానికి పునరంకితం అవుతుందని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, బడుగు బలహీన వర్గాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ. 500లకే గ్యాస్ సిలిండర్, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం సహాయం రూ. 5లక్షల నుండి 10లక్షలకు పెంపు,ఏకకాలంలో రూ. 2లక్షల రుణమాఫీ వంటి ఎన్నో సంక్షేమ పథకాలకు వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడి ముందుకు సాగుతున్నారని స్పష్టం చేశారు.ఇందిరమ్మ రాజ్య స్థాపనే లక్ష్యంగా మహిళా స్వయంగా సహాయక సంఘాలకు వడ్డీలేని వేల కోట్ల రూపాయల రుణాలను అందిస్తూ వారి స్వయం సాధికారత దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం నిబద్ధతతో పని చేస్తున్నదని అన్నారు.ఇందిరమ్మ పేరు వినపడని గ్రామం లేదు, కాంగ్రెస్ ప్రభుత్వం పథకాలు పొందని గ్రామమే ఉండదని, ఇందిరమ్మ సంక్షేమ పాలనను కాంగ్రెస్ ప్రభుత్వం మళ్ళీ తెచ్చిందని ఎమ్మెల్యే నాగరాజు అన్నారు.నియోజకవర్గం నుండి సుమారుగా 12 వేల మందిని తరలించడం జరుగుతుందని అన్నారు.

**-జోడెద్దులుగా అభివృద్ధి,సంక్షేమం**
**సమగ్ర కార్యాచరణతో ముందుకు పోతున్న ప్రజా ప్రభుత్వం**
**-కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ**

సంక్షేమం,అభివృద్ధి జోడెద్దులుగా కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలన పరుగులు పెడుతుందని అన్నారు.ప్రజా శ్రేయస్సు, వికాసమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చేందుకు రాహుల్ గాంధీ, సోనియాగాంధీల నిర్దేశకత్వంలో ఇచ్చిన డిక్లరేషన్లను అమలు చేస్తూ కాంగ్రెస్ పార్టీ సమర్థ కార్యాచరణతో ముందుకు సాగుతున్నదని తెలిపారు.ఇందిరా మహిళా శక్తి ప్రాంగణం పేరుతో ఇందిరా గాంధీ పుట్టినరోజున కాంగ్రెస్ ప్రజా పాలన విజయోత్సవ సభ జరపడం జరుగుతుందన్నారు. గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఇబ్బడి ముబ్బడిగా చేసిన అప్పులను అధిగమిస్తూ ఇప్పటికే ఐదు గ్యారంటీలు అమలు చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ వరంగల్ గడ్డపై నిర్వహించిన ఏ కార్యక్రమం అయినా విజయవంతం అవుతుందని ఓర్వలేక బిజెపి,బిఆర్ఎస్ నాయకులు ఇష్టా రీతిన మాట్లాడుతున్నారని మండిపడ్డారు.కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిందే చేస్తుందని ఇప్పటికే ప్రజల్లో నిరూపితం అయిందన్నారు.ఆరోగ్యశ్రీ ద్వారా పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు.బిజెపి,బిఆర్ఎస్ పార్టీలు కాంగ్రెస్ పార్టీ చేసే ఎంత మంచి పనినైనా తప్పుగా మాట్లాడడమే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు.మూసీ పునరిజ్జీవంలో భాగంగా పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేయడం జరిగిందని,10 సంవత్సరాల పాలనలో ప్రజలకు ఏం చేశారు అనేది సమాధానం చెప్పాల్సిన అవసరం వుందన్నారు.వరంగల్ నగర అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్తశుద్ధితో ఉన్నారని, అండర్ డ్రైనేజి నిర్మాణం చేపడుతామని చెప్పిన కేసీఆర్ పదేళ్లలో ఇచ్చిన హామీని మర్చిపోయారని ఎద్దేవా చేశారు.వర్ధన్నపేట ఎమ్మెల్యే సారథ్యంలో 12 వేల మందిని తరలించడం జరుగుతుందని ఈ సభతో అయిన బిఆర్ఎస్,బిజెపి నాయకులకు కనువిప్పు కలిగేలా సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

**-ప్రజా పాలన విజయోత్సవ సభకు కార్యకర్తలు సన్నద్ధం కావాలి**
**-టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవిందర్ రావు**

19తారీకు ఆర్ట్స్ కాలేజీ మైదానంలో ముఖ్యమంత్రి సభ జరగనున్న ప్రజా పాలన విజయోత్సవ సభకు జనాన్ని తరలించేందుకు కార్యకర్తలు సన్నద్ధమై సమాయాత్తం కావాలని కోరారు.నియోజకవర్గం వ్యాప్తంగా భారీ స్థాయిలో కార్యకర్తలు తరలి రావాలన్నారు.తెలంగాణ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కావస్తున్న సందర్భంగా ఈ ప్రజా పాలన విజయోత్సవ సభను నిర్వహించడం జరుగుతుందని,దూర ప్రాంతాలలో ఉన్న ప్రజలను వాహనాల్లో తరలించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సభ ద్వారా ప్రజా ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ అంగోతు అరుణ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ,పట్టణ అధ్యక్షులు మైస సురేష్ కుమార్,జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్,కౌన్సిలర్లు సమ్మెట సుదీర్,తుమ్మల రవిందర్, మంచాల రామకృష్ణ, రాష్ట్ర మైనారిటీ నాయకులు మహ్మద్ చోటు,నాయకులు పిన్నింటి అనిల్ రావు,గుజ్జ రవీందర్ రెడ్డి,పులి శ్రీనివాస్,ఐత సుధాకర్,మార్కెట్ డైరెక్టర్ బచ్చు గంగాధర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# నిమిషం నిబంధనలను ఎత్తివేయాలి

**-నిమిషం నిబంధనతో గ్రూప్-3 పరీక్షను రాయలేకపోయిన అభ్యర్థులు**
**-ప్రభుత్వం నిర్వహించే అన్ని పరీక్షలకు ..లింగంగౌడ్**



**మిర్యాలగూడ ఆర్సీ,నవంబర్ 17 (తరంగాలు):** నిమిషం ఆలస్యం నిబంధనను అధికారులు అమలు పరచడం వల్ల విద్యార్థుల బంగారు భవిష్యత్తు ప్రశ్నార్థకం అవుతున్నదని,ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతించేది లేదంటూ పరీక్షల నిర్వహణ సందర్భంగా విధిస్తున్న ఈ నిబంధన పలువురు విద్యార్థుల భవిష్యత్తుకు గొడ్డలిపెట్టుగా మారుతున్నదని,ప్రభుత్వం నిర్వహించే అన్ని పరీక్షలకు నిమిషం నిబంధనలను ఎత్తివేయాలని బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం జరిగిన గ్రూప్-3 పరీక్షలో నిమిషం ఆలస్యం అయినందున చాలామంది విద్యార్థులు పరీక్ష రాయలేకపోయారని,దేశంలో అత్యున్నతమైన యుపిపిఎస్సీ పరీక్షలకే ఈలాంటి నిబంధనలు లేవని అందుకు భిన్నంగా రాష్ట్రాలలో స్థానిక పరీక్షలకు వ్యవహరిస్తున్నారని,దీని వల్ల రాష్ట్రం వ్యాప్తంగా చాలా మంది పరీక్షలు రాయలేదని,వెంటనే ఈ నిబంధనను తొలగించాలని డిమాండ్ చేశారు.

# ఆడబిడ్డ పెళ్లికి అండగా


**-చింతరెడ్డి,ఎన్బిఆర్ ఫౌండేషన్ చైర్మన్ సిద్ధార్థ..**



**మిర్యాలగూడ ఆర్సీ, నవంబర్ 17 (తరంగాలు):** మిర్యాలగూడ మండలం ముల్కలకాల్వ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన ఎర్రబోయిన సైదులు-ఎల్లమ్మల కుమార్తె జ్యోస్న వివాహానికి ఆర్థిక సాయంగా నల్గొండ జిల్లా రైతుబంధు సమితి మాజీ అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి 5వేల రూపాయలు, ఎన్ బి.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్దార్థ 10వేల రూపాయలు- గ్రామ మాజీ సర్పంచ్ భోగబోయిన రాజు, గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సకినాల హరిప్రసాద్,హన్నుషేక్,పోతుగంటి రాధాకృష్ణమూర్తి ల చేతుల మీదుగా అందజేశారు.

# నూతన వధూవరులన ఆశీర్వదించిన

**మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు**



**మిర్యాలగూడ,నవంబర్ 17 (తరంగాలు):** సరూర్ నగర్ లోని ప్రిన్సెస్ కన్వెన్షన్ హాల్‌లో దామరచర్ల మండలం వాడపల్లి గ్రామం నివాసి అన్నేబోయిన వెంకటేశ్వర్లు గౌడ్ కుమారుడి వివాహం అంగరంగ వైభవంగా బంధుమిత్రుల సమక్షంలో జరిగింది.ఈ సందర్భంగా మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ మిర్యాలగూడ నియోజకవర్గ ఇన్చార్జి నల్లమోతు భాస్కర్ రావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమానికి వీరకోటిరెడ్డి కుందూరు, ఆంగోతు లలిత హాతిరాం నాయక్, దారగన్ని వెంకటేశ్వర్లు, శ్రీనివాసరెడ్డి, విశ్వనాథం, రమావత్ వినోద్ నాయక్,ఫయాజ్ మరియు అన్నబోయిన వెంకటేశ్వర్లు గౌడ్ కుటుంబ సభ్యులు తదితర ప్రముఖులు హాజరయ్యారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్



**మిర్యాలగూడ ఆర్సీ, నవంబర్ 17(తరంగాలు)** మిర్యాలగూడ శాంతి నగర్ లో నారాబత్తుల బ్రహ్మచారి కుమార్తె వివాహం తూడి ఫంక్షన్ హాల్ లో బంధుమిత్రుల నడుమ అంగరంగ వైభవంగా జరిగింది.ఇట్టి వివాహా వేడుకకు హాజరైన మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ నవ దంపతులను ఆశీర్వదించారు.వారి వెంట వార్డు కౌన్సిలర్ సాదేఖాబేగం ఖాదర్,పగిడిమర్రి నాగేందర్,పాలోజ్ వెంకటాచారి,జలనీల రాజశేఖర్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# వనం సత్యమ్మ అమ్మవారి ఆలయ పునర్నిర్మాణానికి శంకుస్థాపన కార్యాచరణ ప్రారంభం..



**మిర్యాలగూడ నవంబర్ 17 (తరంగాలు)** మిర్యాలగూడ చైతన్య నగర్ రోడ్ నంబర్ 5 లో వేంచేసి ఉన్న శ్రీశ్రీశ్రీ వనం సత్యమ్మ అమ్మవారి ఆలయం పునర్నిర్మాణానికి చర్యలు ప్రారంభమయ్యాయి. గత 50 ఏళ్లుగా వనం అనగా తాటి వనం, వరి వనాలు, రైతులకు కావలసిన ప్రకృతి వనాలను కాపాడిన తల్లిగా ఈ అమ్మవారు భక్తులలో ప్రత్యేక గుర్తింపు పొందారు. అమ్మవారి పునర్నిర్మాణ కార్యక్రమ ప్రణాళికను కోల సైదులు ముదిరాజ్ అధ్యక్షతన సమావేశంలో తుదిమెరుగులు దిద్దడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకుడు బంటు సైదులు, కొంక వెంకన్న, కొంక దుర్గయ్య, బంటు ప్రతాప్, పర్సనబోయిన వెంకన్న, బంటు ఉపేందర్, పర్సనబోయిన ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం భక్తి మరియు సమాజసేవ దృక్పథంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పునర్నిర్మాణానికి భక్తుల సహకారం కోరుతూ, ఈ ఆలయం మరింత ప్రాచుర్యం పొందాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం...



**తరంగాలు/ నడికూడ** హనుమకొండ జిల్లా నడికుడ మండల ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్త సమావేశం నడికుడ గ్రామ శాఖ అధ్యక్షుడు దుప్పటి శ్రీకాంత్ మాదిగ అధ్యక్షత వహించగా ఏకు శంకర్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ముఖ్యఅతిథిగా విచ్చేసి మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా నూతన మండల కమిటీల మరియు గ్రామ కమిటీల నిర్మాణంలో భాగంగా నడికుడ మండలంలోని ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్త సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మాదిగలను నమ్మించి మోసం చేసిందని రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రభుత్వంపై మాదిగలు తిరుగుబాటుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. డీఎస్సీలో మాదిగలకు అన్యాయం జరిగిందని గ్రూప్ వన్ గ్రూప్ టు గ్రూప్ ఫోర్త్ నియామకాలు చేయకముందే వర్గీకరణకు ఆర్డినెన్స్ ద్వారా బిల్లు ప్రవేశపెట్టి తర్వాత నియామకాలు చేపట్టి మాదిగలకు నిండు అసెంబ్లీలో ఇచ్చిన మాట నిలుపుకోవాలని లేనిపక్షంలో మాదిగలు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై తిరుగుబాటు చేస్తారని తెలిపారు. నడికుడ మండల ఎమ్మార్పీఎస్ కమిటీని ఈనెల 20వ తేదీ 10 గంటలకు నడికుడ మండల కేంద్రంలో నిర్మాణం చేయనున్నారు. కావున నడికుడ మండల ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల మరియు మాదిగ రక్త బంధువులు పాల్గొని ఎమ్మార్పీఎస్ నడికుడ మండల కమిటీ నిర్మాణం కోసం సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ యొక్క కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల మండల గ్రామ కమిటీల నాయకులు దుప్పటి లడ్డు, రామంచ నరేష్, దండు సిద్దు, రాము, రాజేష్ దుప్పటి, దుప్పటి క్రిస్టఫర్, దుప్పటి రాజన్న, రాకేష్, రాజ్ కుమార్, మరియు వివిధ గ్రామాల మాదిగ కుల పెద్దలు పాల్గొన్నారు.

# కులగణన జరిగిన తర్వాతనే ఎస్సీ వర్గీకరణ చేపట్టాలి

### -దళిత నిరుద్యోగ సంక్షేమ సంఘం



**వర్ధన్నపేట ప్రతినిధి,నవంబర్17 (తరంగాలు):** రాష్ట్రంలో కుల గణన పూర్తయిన తర్వాతనే ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ చేపట్టాలని దళిత నిరుద్యోగ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల కుమారస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం వర్ధన్నపేట మండల కేంద్రంలో సంఘం జిల్లా అధ్యక్షులు కంజర్ల సమ్మయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో దళిత నిరుద్యోగ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల కుమారస్వామి మాట్లాడుతూ చంద్రబాబు హయాంలో చేపట్టిన ఎస్సీ వర్గీకరణతో నాడు మాదిగలు లబ్దిపొందారని,కానీ ఇప్పుడు ఎస్సీ వర్గీకరణ కాలేదని,అలాంటప్పుడు తొందరపడి ఎస్సీ వర్గీకరణ చేస్తే ఎస్సీలు నష్టపోయే ప్రమాదం ఉందని తెలిపారు.ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ పకడ్బందీగా చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# పీసీసీ సభ్యులు పెండెం రామానంద్ ను పరామర్శించిన


### -ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



**నర్సంపేట ఆర్సీ, నవంబర్17(తరంగాలు):** తెలంగాణ రాష్ట్ర పీసీసీ సభ్యులు పెండెం రామానంద్ ఇటీవల హెర్నియా ఆపరేషన్ చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. విషయాన్ని తెలుసుకున్న నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నర్సంపేట పట్టణంలోని వారి స్వగ్రామానికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, నర్సంపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు భూంపెల్లి దేవేందర్ రావు, వరంగల్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ, దుగ్గొండి మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్లు చెన్నూరి కిరణ్ రెడ్డి, ఒలిగే నర్సింగరావు, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తుమ్మలపెల్లి సందీప్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పంబి వంశీకృష్ణ, వెంకటాపుర్ మాజీ సర్పంచ్ రాజేశ్వరరావు, నర్సంపేట బ్లాక్ యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాగం శివాజీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బీరం భరత్ రెడ్డి, కీసరి వెంకటేశ్వర్లు, పట్టణ పట్టణ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శులు బిట్ల మనోహర్, జన్ను మురళి, నర్సంపేట పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్కే షఫిక్, నర్సంపేట మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బొంత రంజిత్, నర్సంపేట పట్టణ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గద్ద అఖిల్, తదితరులు పాల్గొన్నారు..

# వివోఏ లను సేర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించాలి

### -ఎమ్మెల్యే మురళి నాయక్ కి వినతిపత్రం అందజేత
### -కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలి
### -సంఘం మండల అధ్యక్షులు భూక్య నెహ్రూ నాయక్



**కేసముద్రం,నవంబర్ 17, (తరంగాలు):** తెలంగాణ రాష్ట్రంలో వివోఏలుగా పనిచేస్తున్న మా అందరిని సర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించాలని కోరుతూ మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే మురళి నాయక్ కి ఆదివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మహిళా సాధికారత కోసం ప్రభుత్వం పథకాలు అమలు కోసం శ్రమిస్తున్న ఐకెపి వివోఏ పట్ల ప్రభుత్వం సానుకూలంగా ఉందని ఈ విషయంపై సంబంధించిన మంత్రితో మాట్లాడుతానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. మా సమస్యలపై పరిష్కారానికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే కి రుణపడతామని వివోఎల సంగం కేసముద్రం మండల బాధ్యులు భూక్యా నెహ్రూ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాషా మియా తదితరులు పాల్గొన్నారు.

# జంకుతండలో బూడిద భయం

### -క్యాన్సర్, హృద్రోగాల బెడదపై ప్రజల ఆందోళన



**మిర్యాలగూడ నవంబర్ 17 (తరంగాలు)** మిర్యాలగూడ సమీపంలోని జంకుతండ గ్రామ పంచాయతీ పరిధిలోని మాలోత్ తండ, ఇండస్ట్రియల్ కాలనీ, రాజీవ్ నగర్, జంగాల కాలనీ, జంకుతండ వాసులు పరిశ్రమల బూడిదతో నిత్యం అవస్థలు పడుతున్నారు. ఈ ప్రాంతంలో పది భారీ రైస్ మిల్లులు, రెండు నుంచి మూడు చిన్న మిల్లులు నిర్వహించబడుతున్నాయి. మిల్లుల యాజమాన్యాలు నిబంధనలు పాటించకుండా పరిశ్రమల నుంచి పొగ, బూడిద, దుమ్మును బయటకు వదులుతుండటంతో ఈ కాలనీల వాసులు తీవ్ర ప్రభావితమవుతున్నారు.ఇంటి ముందు బట్టలు, గృహ సామాగ్రిపై నల్లటి బూడిద చేరి జీవన పరిస్థితులను దుర్భరంగా మార్చేస్తోంది. కాలుష్య గాలితో క్యాన్సర్, హృద్రోగాలు, ఇతర ఆరోగ్య సమస్యలు రావచ్చని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే అనేక కుటుంబాలు తమ సభ్యులను క్యాన్సర్ వంటి వ్యాధులకు కోల్పోయి, మరింత మంది ప్రాణాలు కోల్పోవాలేమోనని భయపడుతున్నారు.పేదరికంలోనే జీవనానికి తట్టుకోలేక పోతున్న ఈ ప్రజలు పరిశ్రమల యాజమాన్యాలను ప్రశ్నించగా, మాది కాదంటూ బాధ్యతను తేలిగ్గా వదులుతున్నారని వాపోతున్నారు. మిల్లుల వల్ల కలుగుతున్న బూడిద, దుమ్ము సమస్యపై తక్షణమే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు, ప్రభుత్వానికి విన్నవించుకున్నారు.సందర్భంగా ఓ బాధితుడు మాట్లాడుతూ, ప్రతి ఉదయం లేచి చూస్తే ఇంటి సుమారుగా నల్లటి బూడిద ఉంటోంది. మా పిల్లలు, కుటుంబ సభ్యుల ఆరోగ్యం మీద ఈ పొగ, బూడిద విపరీతమైన ప్రభావం చూపుతోంది. ఇదంతా ఇంకెంతకాలం సహించాలో తెలియడంలేదు, అని ఆవేదన వ్యక్తం చేశారు.అధికారులు వెంటనే పరిశ్రమల పర్యవేక్షణ జరిపి, కాలుష్య నియంత్రణకు కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# గ్రూప్-3 పరీక్షా కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా





**వరంగల్ ప్రతినిధి,నవంబర్17(తరంగాలు):** వరంగల్ నగరంలో జరుగుతున్న గ్రూప్-3 పరీక్షల నిర్వహణను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదివారం పరిశీలించారు.వరంగల్ నగరంలోని వాగ్దేవి కళాశాల, తాళ్ల పద్మావతి కళాశాల, సిల్వర్ క్రౌన్ ఉన్నత పాఠశాలలలో నిర్వహిస్తున్న గ్రూప్ -3 పరీక్ష కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు.పరీక్ష నిర్వహణ గదులను, వైద్య ఇతర సౌకర్యాలను కలెక్టర్ తనిఖీ చేశారు.పరీక్ష సమయంలో ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతనే పరీక్ష కేంద్రాలకు అనుమతించాలన్నారు. ఆదేవిధంగా టీటీడీ కళ్యాణ మంటపం పక్కన గల అదనపు కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములను





పరిశీలించి పరీక్ష కేంద్రాలకు తరలించే ప్రక్రియను సిబ్బందిని వివరాలను అడిగి తెలుసుకున్నారు. వరంగల్ జిల్లావ్యాప్తంగా ఆదివారం జరిగినగ్రూప్-3 పరీక్ష మొదటి పేపర్ కు ఉదయం 10,913 అభ్యర్థులకు గాను 5,513 మంది హాజరైనారని, మధ్యాహ్నం గ్రూప్ 3 రెండవ పరీక్షకు 10,913 మంది అభ్యర్థులకు గాను 5489 మంది అభ్యర్థులు హాజరు, గైరుహాజరైనారు.కలెక్టర్ వెంట ఆర్డీవో సత్యపాల్ రెడ్డి,పరీక్షల రీజినల్ కోఆర్డినేటర్ బత్తిని చంద్రమోహన్, రీజినల్ కోఆర్డినేటర్,సహాయ రీజినల్ కోఆర్డినేటర్ డాక్టర్ సురేష్ బాబు, జిల్లా బయోమెట్రిక్ ఆఫీసర్ డాక్టర్ శ్యామ్ తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్యేను విమర్శించే నైతిక హక్కు బిఆర్ఎస్ నాయకులకు లేదు.

### -నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి



**నర్సంపేట ఆర్సీ,నవంబర్ 17(తరంగాలు):** నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డిని విమర్శించే నైతిక హక్కు బిఆర్ఎస్ నాయకులకు లేదని నెక్కొండ మండల కాంగ్రెస్ పారీఅధ్యక్షులు బక్కి అశోక్, నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి అన్నారు.ఆదివారం నెక్కొండ ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నెక్కొండ ప్రజల చిరకాల వాంఛైన అండర్ బ్రిడ్జి నిర్మాణం ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి చేపించాడనే విషయం ప్రజలందరికీ తెలుసు అన్నారు.మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సిడిఎఫ్ నిధులను కూడా ఖర్చు చేయలేని దద్దమ్మ అని, బిఆర్ఎస్ నాయకులు ఒకరు బియ్యం దొంగ మరొకరు సీఎంఆర్ఎఫ్ చెక్కుల దొంగ మరొకరు పూటకో పార్టీ మార్చే రాజకీయ వ్యభిచారి ఇలాంటి మీరు మా నాయకుడిని గాని మా ప్రభుత్వాన్ని గాని విమర్శించడం సిగ్గుచేటు అన్నారు.భుక్కిన బియ్యాన్ని వడ్డీతో సహా కక్కిస్తామని, ఫోటో కాల్ విషయానికొస్తే మొదటి బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎమ్మెల్యేగా ఓడిపోయిన పెద్ది సుదర్శన్ రెడ్డి ఏ హొదాలో ప్రారంభోత్సవాలు చేశారో చెప్పాలన్నారు.అదేవిధంగా మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న ఏ అర్హతతో నెక్కొండ మండలంలో ప్రారంభోత్సవాలు చేశారు చెప్పాలన్నారు. ఇలాంటి చౌకబారు విమర్శలు చేసేముందు ఒళ్ళు దగ్గర పెట్టుకోవాలని హెచ్చరించారు. గతంలో మాజీ మంత్రి హరీష్ రావు నెక్కొండను దత్తత తీసుకొని ఏమి అభివృద్ధి చేశాడో చెప్పాలన్నారు. ఎమ్మెల్యే గా దొంతి మాధవ రెడ్డి గెలిచి పది నెలల్లో అమీన్ పేట నుండి నెక్కొండ రైల్వే స్టేషన్ వరకు సెంట్రల్ లైటింగ్ మరియు ఫోర్ లైన్ రోడ్ మంజూరు చేశారన్నారు. అదేవిధంగా చంద్రుగొండ క్రాస్ రోడ్ నుండి ఎల్గూర్ వరకు డబుల్ రోడ్డు మంజూరు చేయించిన ఘనత దొంతి మాధవరెడ్డి ది అన్నారు. నెక్కొండ ఊర చెరువు నుండి ప్రతిపాక నుండి సాయి రెడ్డి పల్లి వరకు డబుల్ రోడ్డు రోడ్ మంజూరు చేయించారన్నారు. ఇన్ని అభివృద్ధి పనులు మంజూరు చేయించిన మా ఎమ్మెల్యేకు ఇంకా నాలుగు సంవత్సరాలు టైం ఉంది. కానీ మీరు 10 సంవత్సరాలలో ఏమి అభివృద్ధి చేశారో చెప్పాలన్నారు.ఇప్పటికైనా బిఆర్ఎస్ నాయకులు నోరు అదుపులో పెట్టుకుంటే మంచిదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు రామారావు శిరీష,ఓబిసి సెల్ మండల అధ్యక్షుడు మాదాటి శ్రీనివాస్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సింగం ప్రశాంత్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు కెవి సుబ్బారెడ్డి, రామారపు రాము,ఎండి అన్వర్ పాషా, బక్కి నరేష్, తంశెట్టి సాంబయ్య,ముద్ర బోయిన శ్రీకాంత్, అశోక్, అమిద్,బోల్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI. TELTEL / 2022 / 83463

# ఉచిత కరెంటు లేకుండా చేయాలని బిజెపి,మోడీ కుట్రలు.

**చెన్నూరు, నవంబర్ 17 (తరంగాలు)**
బొగ్గుబ్లాక్ ల వేలం పాట రద్దుచేసి సింగరేణి సంస్థకే బ్లాక్ లను కేటాయించాలని చెన్నూరులో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ చేపట్టారు. మూడోసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి, మోడీ ప్రభుత్వం తెలంగాణ ప్రాంతంలో ఉన్న సింగరేణి బొగ్గు పరిశ్రమను ప్రైవేటు కార్పొరేటర్ సంస్థలకు ఇవ్వడం కోసం బొగ్గు బ్లాక్ ల వేలం పాటను నిర్వహించడం జరిగింది. బొగ్గు బావులు, పరిశ్రమ ప్రభుత్వం చేతిలో ఉండడం మూలంగానే బొగ్గుతో తయారయ్యే కరెంటు తక్కువ ధరకు వస్తుంది. దీనివలన రైతులు పంటలు పండించడానికి వ్యవసాయ మోటార్లకు, పేదలకు ఇండ్లకు 200 యూనిట్ల కరెంటు ఉచితం గా ఇవ్వడం జరుగుతుంది. కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేస్తున్న బీజేపీ, మోడీ ఉచిత కరెంటును ఎత్తివేసే కుట్రలు చేస్తున్నారు. ప్రజలందరికీ నష్టం చేసే విధంగా మోడీ ప్రభుత్వం బొగ్గు బావులను ఆదాని, అంబానిలకు కట్టబెట్టడం కోసమే వేలంపాటను నిర్వహించడం




జరిగింది. దీన్ని రద్దుచేసి, సింగరేణి సంస్థకే బొగ్గు బ్లాక్లను కేటాయించాలని వ్యవసాయానికి, పేదల గృహాలకు ఉచిత కరెంటు ఇవ్వాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో బోడెంకి చందు చెన్నూర్ ఏరియా కార్యదర్శి, దాసరి రాజేశ్వరి జిల్లా నాయకురాలు, సిడాం సమ్మక్క, నాగ జ్యోతి, రేణుక, సత్యం, బి.శ్రీనివాస్ బొందయ్య, భుదక్క, బి.సరిత, బి.రమాదేవి, కె మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

# సీడ్ పత్తి రైతుల సమస్యల పరిష్కారానికై త్వరలో కార్యాచరణ

**-రైతులపై మధ్యవర్తుల మరియు కంపెనీల దోపిడిని అరికట్టాలి**

**-నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్**

**జోగులాంబ గద్వాల జిల్లా బ్యూరో, నవంబర్ 17 (తరంగాలు)**
జిల్లాలో అత్యధికంగా విత్తన పత్తిని సాగు చేస్తున్నటువంటి రైతులపై ఆర్గనైజర్ల, కంపెనీల దోపిడీ ఎక్కువైందని వెంటనే దీన్ని అరికట్టకపోతే త్వరలో ఉద్యమ కార్యచరణ చేపడుతున్నట్లు నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ రంజిత్ కుమార్ అన్నారు. ఆదివారం గద్వాలలో నిర్వహించిన సీడ్ పత్తి రైతుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన **మాట్లాడుతూ...** గతంలో ఆర్గనైజర్లు జీ.వో.టి ఫలితాలకై కేవలం శాంపిల్ మాత్రమే తీసుకెళ్లే వారని, సీడ్ సర్టిఫికేషన్ అధికారి పర్యవేక్షణలో మాత్రమే శాంపిల్ తీయాలని, వారి ఆధీనంలోనే విత్తనపత్తి ఉండాలని జీవోటి ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించిన పిదప కంపెనీలు మిగతా విత్తన పత్తి గింజలను తీసుకెళ్లాలని అన్నారు. అలాగే ఆర్గనైజర్లు జిన్నింగ్ పేరిట,ఇన్సూరెన్స్ పేరిట రైతులపై అధిక దోపిడి కి గురి చేస్తున్నారని సీ.సీ.ఐ నార్మ్స్ ప్రకారం కాకుండా అధిక జిన్నింగ్ చార్జీలు వసూలు చేస్తున్నారని, కేవలం లింటు సీడ్ కు



మాత్రమే జిన్నింగ్ చార్జీలు వసూలు చేయాలని డిమాండ్ చేశారు. దూదిని రైతుల సమక్షంలోనే తూకం వేయాలని పెరిగిన పెట్టుబడి ప్రకారం ప్యాకెట్ పై రేట్లు పెంచాలని త్వరలో ఈ సమస్యల పరిష్కారానికై కార్యచరణ చేపడుతున్నట్లు అలాగే ఉన్నతాధికారుల దృష్టికి ఈ సమస్యల పరిష్కారానికై వారి దృష్టికి తీసుకెళ్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, నాయకులు శ్రీనివాస్ యాదవ్, లవన్న, విష్ణు రంగస్వామి, చిన్న రాముడు, జమ్మన్న, ఆశన్న, బలిజరాజు, గుండన్న, ఉప్పరి కృష్ణ, రమేష్, నాగర్ దొడ్డి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా గ్రూప్-3 ఎగ్జామ్స్

**-పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు**

**-గ్రూప్ -3 పరీక్షకు 55.85 శాతం అభ్యర్థులు హాజరు**

**జోగులాంబ గద్వాల జిల్లా బ్యూరో, నవంబర్ 17(తరంగాలు)**
జిల్లా వ్యాప్తంగా గ్రూప్ - 3 పరీక్షలు అదివారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. అదివారం రెండు పేపర్లు నిర్వహించగా... సోమవారం మరో పేపర్కు పరీక్ష జరగనుంది. ఆదివారం ఉదయం 10 గంటల నుంచి 12 గంటల 30 నిమిషాల వరకు పేపర్ 1, మధ్యాహ్నం 3 నుంచి 5 గంటల 30 నిమిషాల వరకు పేపర్-2కు పరీక్ష నిర్వహించారు. ఎగ్జామ్ రెండు విడతలుగా నిర్వహించనుండగా, ఉదయం 8 గంటల 30 నిమిషాల నుంచి 9.30 నిమిషాల వరకు అభ్యర్థులను పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించారు. జిల్లా వ్యాప్తంగా గ్రూప్ 3 పరీక్షల కోసం 25 సెంటర్లను ఏర్పాటు చేశారు. ఆదివారం మొదటిరోజు ఉదయం నిర్వహించిన గ్రూప్-3 పేపర్-1 జనరల్ స్టడీస్ అండ్ జనరల్ ఎబిలిటీస్ పరీక్షకు జిల్లాలోని 25 పరీక్ష కేంద్రాల్లో 8,570 అభ్యర్థులకు గాను 4,789 అభ్యర్థులు పరీక్షకు(55.88%) మంది హాజరయ్యారని, 3781 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారని జిల్లా



కలెక్టర్ బిఎం సంతోష్ తెలిపారు. అదే విధంగా మధ్యాహ్నం పేపర్-2 హిస్టరీ, పొలిటికల్ సైన్స్ అండ్ సొసైటీ పరీక్షకు జిల్లాలోని 25 పరీక్ష కేంద్రాల్లో 8,570 అభ్యర్థులకు గాను 4,785 అభ్యర్థులు పరీక్షకు(55.83%) మంది హాజరయ్యారని 3,785 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారని జిల్లా కలెక్టర్ తెలిపారు జిల్లా కేంద్రంలోని పలు పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్, జిల్లా ఎస్ పీ టి.శ్రీనివాస్ రావులు సందర్శించి, పరిశీలించారు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేసి, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా సెక్షన్ 144 అమలుపరిచారు.

# అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన బీఆర్ఎస్ యువనేత మురళీకృష్ణ యాదవ్

**-పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ నరేందర్, వైస్ చైర్మన్ ఎం.ఎస్. నటరాజన్**



**రంగారెడ్డి జిల్లా నవంబర్ 17 (తరంగాలు):**
షాద్ నగర్ పట్టణ కౌన్సిలర్ బచ్చలి నరసింహా మాతృమూర్తి బచ్చలి పార్వతమ్మ జ్ఞాపకార్థం ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ నరేందర్, వైస్ చైర్మన్ ఎం.ఎస్. నటరాజన్ తో కలిసి బీఆర్ఎస్ యువనేత మురళీకృష్ణ యాదవ్ ప్రారంభించారు. షాద్ నగర్ సర్కార్ దావకాన బస్టాండ్ ఆవరణలో స్థానికులకు, పాదాచారులకు అన్నదానం చేశారు. తల్లి జ్ఞాపకార్థం ప్రతి ఏటా సామాజిక కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని ఈ సందర్భంగా కౌన్సిలర్ బచ్చలి నరసింహను అభినందించారు. రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, యువకులు పాల్గొన్నారు.

# ఘనంగా న్యూ మౌంక్స్ కుంగ్ఫూ బెల్ట్ అవార్డింగ్ కార్యక్రమం



**రంగారెడ్డి జిల్లా బ్యూరో, నవంబర్ 17 (తరంగాలు)**
కొందుర్గు మండల కేంద్రంలో ఉన్న రాజేష్ పటేల్ మినీ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన బెల్ట్ అవార్డింగ్ కార్యక్రమానికి పలు గ్రామాల నుండి 30 మంది పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమం తెలంగాణ చీఫ్ ఇన్స్ట్రక్టర్ బాల్ రాజ్ మాస్టర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ చీఫ్ అసిస్టెంట్ రాము మాస్టర్, మహబూబ్నగర్ డిస్ట్రిక్ట్ చీఫ్ ఇన్స్ట్రక్టర్ సత్యం మాస్టర్ ఆధ్వర్యంలో బెల్ట్ టెస్ట్ నిర్వహించారు. ఈ బెల్ట్ టెస్ట్ అవార్డింగ్ కు చీఫ్ గెస్ట్ గా న్యూ మార్ఫ్ కుంపు రంగారెడ్డి జిల్లా ప్రెసిడెంట్ రాజేష్ పటేల్ గారు మరియు హెల్త్ ఇండియా ఆర్గనైజేషన్ ప్రెసిడెంట్ నరేందర్, బ్రూస్ లీ కురుపు మాస్టర్ నందు గారు గ్రామ పెద్దలు బెల్ట్ అవార్డింగ్ టెస్ట్ కు నవపేట్ మండల్ బాలరాజ్ మాస్టర్, నరేష్ మాస్టర్, రాజు మాస్టర్, శ్రీకాంత్ మాస్టర్, గణేష్ మాస్టర్ హాజరయ్యారని రంగారెడ్డి జిల్లా చీఫ్ ఇన్స్ట్రక్టర్ రమేష్ మాస్టర్ గారు ఒక ప్రకటనలో తెలియజేశారు.

# గ్రూప్ 3 పరీక్షా కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్, జిల్లా ఎస్పీటి శ్రీనివాస రావు



**జోగులాంబ గద్వాల జిల్లా బ్యూరో, నవంబర్ 17(తరంగాలు)**
గ్రూప్ 3 రాత పరీక్షలు జరుగుతున్న దృష్ట్యా ఆదివారం జిల్లా ఎస్పీ టీ.శ్రీనివాస్‌రావు, జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్ తో కలిసి జిల్లా కేంద్రంలో గల పరీక్షా కేంద్రాలను సందర్శించి పరిశీలించారు. పరీక్షా సరళిని, పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ను పరిశీలించారు. జిల్లా కేంద్రంలో గల ప్రాక్టిసింగ్ హై స్కూల్, ఎస్ విఎం డిగ్రీ కళాశాల పరీక్షా కేంద్రాలను సందర్శించారు. పరీక్షా జరుగుతున్న తీరు, అభ్యర్థుల హాజరు, తదితర వివరాలు పరీక్ష కేంద్ర సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వీరి వెంట డిఎస్పి సత్యనారాయణ, పోలీస్ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

# నేడు ప్రజావాణి రద్దు



**జోగులాంబ గద్వాల జిల్లా బ్యూరో, నవంబర్ 17 (తరంగాలు)**
నవంబర్ 17, 18 తేదీల్లో గ్రూప్ 3 పరీక్షలు నిర్వహించనున్నందున 18వ తేదీన సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అధికారులు అందరూ గ్రూప్- 3 పరీక్షల నిర్వహణలో ఉంటారని అందువల్ల ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులు తీసుకొని దూర ప్రాంతాలను నుండి కలెక్టరేట్ కు వచ్చి అసౌకర్యానికి ఇబ్బంది పడకాకూడదని తెలిపారు.

బిజినెస్

# కార్ల విక్రయాల్లో మారుతి

### -అత్యధికంగా అమ్ముడైన బ్రాండ్లలో ఆరు కంపెనీయే

దేశీయ ఆటోమొబైల్ దిగ్గజం మారుతి సుజుకీ దూసుకుపోతున్నది. గత నెలలో దేశీయంగా అమ్ముడైన టాప్-10 వాహనాల్లో ఆరు బ్రాండ్లు మారుతికి చెందినవే కావడం విశేషం. గత కొన్ని నెలలుగా అమ్మకాలు పడిపోయి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆటోమొబైల్ సంస్థలకు గత పండుగ సీజన్ కిక్కునిచ్చింది. నిర్వహణ ఖర్చులు పెరిగినాయంటూ ఇబ్బడిముబ్బడిగా ధరలు పెంచుతుండటంతో కొనుగోలుదారులు పెద్దగా ఆసక్తి చూపడం లేదు. అయినప్పటికీ గత నెలలో అమ్ముడైన మొత్తం వాహనాల్లో మారుతికి చెందిన వాహనాలకు పెద్దపీట వేశారు. అలాగే హ్యుందాయ్, మహీంద్రా, టాటాలకు చెందిన బ్రాండ్లకు కూడా మద్దతు లభించింది.




## మిల్లెట్‌లోకి రామోజీ గ్రూపు




రామోజీ గ్రూపు తాజాగా మిల్లెట్ల విభాగంలోకి అడుగుపెట్టింది. సబల పేరుతో వీటిని విక్రయించనున్నది. ఈ సందర్భంగా సబల మిల్లెట్ల డైరెక్టర్ సహరి చెరుకూరి మాట్లాడుతూ.. ప్రస్తుతం 45 ఉత్పత్తులను విడుదల చేసినట్లు, వచ్చే మూడు నెలల్లో మరో 55 ఉత్పత్తులను అందుబాటులోకి తీసుకురానున్నట్లు ప్రకటించారు. ప్రియ బ్రాండ్‌తో వీటిని ప్రత్యేకంగా విక్రయిస్తున్నట్లు, కస్టమర్లకు నాణ్యమైన మిల్లెట్లను అందించడానికి ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు, ముఖ్యంగా స్థానికంగా ఉండే రైతుల నుంచి సేకరించిన ఉత్పత్తులను కొనుగోలుదారులకు అందిస్తున్నట్లు చెప్పా రు. వీటిలో రెడీ-టు-ఈట్ స్నాక్స్, చిరుధాన్యాలతో బ్రేక్‌ఫాస్ట్, ఇన్‌స్టంట్ మిక్స్ ఉత్పత్తులున్నాయని, ఇవి రూ.75 మొదలుకొని రూ.150 లోపు లభించనున్నాయి. ప్రస్తుతానికి కంపెనీ వెబ్‌సైట్, ఈ-కామర్స్‌లో మాత్రమే లభించనుండగా, భవిష్యత్తులో రిటైల్ మార్కెట్లోకి అందుబాటులోకి తీసుకురానున్నట్లు ఆమె ప్రకటించారు. వీటిని విజయవాడలో ఇప్పటికే ఉన్న ప్లాంట్లో ఉత్పత్తి చేస్తుండగా, హైదరాబాద్‌లో ఆర్అండ్‌డీని నెలకొల్పినట్లు చెప్పారు.

## ఆ వివరాలు ఇవ్వకపోతే రూ.10లక్షల జరిమానా..

### -పన్ను చెల్లింపుదారులకు ఆదాయపు పన్నుశాఖ వార్నింగ్..!




ఆదాయపు పన్నుశాఖ పన్ను చెల్లింపుదారులకు కీలక హెచ్చరికలు జారీ చేసింది. విదేశాల్లో ఉన్న ఆస్తులతో పాటు విదేశాల్లో ఆర్జించిన ఆదాయాన్ని వెల్లడించకుంటే రూ.10లక్షల వరకు జరిమానా విధిస్తామని ఆదివారం హెచ్చరిస్తూ.. కంప్లయన్స్ కం అవేర్‌నెస్' ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించింది. 2024-25 సంవత్సరానికి సంబంధించి ఆదాయపు పన్ను రిటర్న్‌లో ఇందుకు సంబంధించిన సమాచారాన్ని అందించాలని పన్ను చెల్లింపుదారులకు సూచించింది. భారతీయ పన్ను చెల్లింపుదారులు విదేశీ బ్యాంక్ ఖాతా, నగదు రూప బీమా, యాన్యుటీ కాంట్రాక్ట్, సంస్థ, వ్యాపారంలో ఆర్థిక భాగస్వామ్యం, రియల్ ఎస్టేట్, కస్టోడియల్ ఖాతా, ఈక్విటీ, రుణ వడ్డీ వంటి ఏదైనా మూలధన ఆస్తి గురించి సమాచారాన్ని ఇవ్వాల్సిందేనని ఆర్థిశాఖ పేర్కొంది.పన్ను చెల్లింపుదారులు తమ ఆదాయం 'పన్ను విధించదగ్గ పరిమితి కంటే తక్కువగా' ఉన్నప్పటికీ తమ ఐటీఆర్‌లో విదేశీ ఆఎ విదేశీ మూలధార ఆదాయం షెడ్యూల్‌ని తప్పనిసరిగా పూరించాలని చెప్పింది. ఐటీఆర్‌లో విదేశీ ఆస్తులు, ఆదాయాన్ని బహిర్గతం చేయని పక్షంలో రూ.10లక్షల జరిమానా విధించనున్నట్లు స్పష్టం చేసింది. 2024-25కి సంబంధించి ఇప్పటికే ఐటీఆర్‌ను దాఖలు చేసిన పన్ను చెల్లింపుదారులకు క్యాంపెయిన్‌లో భాగంగా సందేశాలు, ఈ-మెయిల్స్‌ను పంపనున్నట్లు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ టాక్సె పేర్కొంది. ఐటీఆర్ (ఏవై 2024-25)లో విదేశీ ఆస్తుల వివరాలను ఇవ్వని వారికి గుర్తు చేయడమే ఈ ప్రచారం ఉద్దేశమని పేర్కొంది. ఐటీఆర్ ఫైల్ చేయడానికి చివరి తేదీ డిసెంబర్ 31గా గడువు నిర్ణయించిన విషయం తెలిసిందే.

## మెరిసిన హొప్, లెవిస్.. విండీస్‌కు ఓదార్పు విజయం

స్వదేశంలో జరుగుతున్న టీ20 సిరీస్‌లో ఎట్టకేలకు వెస్టిండీస్ గెలుపొందింది. వరుసగా మూడు మ్యాచుల్లో చిత్తుగా ఓడి సిరీస్ పోగొట్టున్న విండీస్ జట్టు శనివారం ఓదార్పు విజయంతో పరువు కాపాడుకుంది. సెయింట్ లూసియాలో ఇంగ్లండ్ నిర్దేశించిన 219 పరుగుల భారీ ఛేదనలో ఓపెనర్లు ఎవిన్ లెవిస్(68), షాయ్ హొప్(54)లు అర్ధ శతకాలతో మెరిశారు. దాంతో మరో ఓవర్ ఉండగానే కరీబియన్ జట్టు మ్యాచ్‌ను ముగించింది.వన్డే సిరీస్‌లో దుమ్మురేపిన వెస్టిండీస్ తమకు అచ్చొచ్చిన పొట్టి ఫార్మాట్లో మాత్రం తడబడింది. వరుసగా మూడు మ్యాచుల్లో పరాజయంతో ఇంగ్లండ్‌కు సిరీస్ సమర్పించుకుంది. ఇక నాలుగో మ్యాచ్‌లోనూ ఇంగ్లండ్ 218 పరుగులు కొట్టగా.. ఇక కరీబియన్ల పని అయిపోయినట్టే అనిపించింది. కానీ, గత మ్యాచుల్లో విఫలమైన ఓపెనర్లు ఎవిన్ లెవిస్(68),



షాయ్ హొప్(54)లు 9.1 ఓవర్లలోనే 136 పరుగులు జోడించి గట్టి పునాది వేశారు. ఆ తర్వాత ఇంగ్లండ్ పట్టుబిగించినా కెప్టెన్ రొవ్‌మన్ పావెల్(38), ఆల్‌రౌండర్ షెర్ఫానే రూథర్‌ఫోర్డ్(29 నాటౌట్) జట్టును విజయతీరాలకు చేర్చారు. ఐదు వికెట్ల తేడాతో గెలుపొందిన విండీస్ సిరీస్‌లో బోణీ కొట్టింది.

### దంచేసిన సాల్ట్, బెథెల్

హ్యాట్రిక్ విక్టరీలతో పొట్టి సిరీస్ గెలుపొందిన ఇంగ్లండ్‌కు ఓపెనర్లు శుభారంభం ఇచ్చారు. ఫిల్ సాల్ట్(55), విల్ జాక్స్(25)లు విండీస్ బౌలర్లను దంచేస్తూ 50 ప్లస్ భాగస్వామ్యం నిర్మించారు. ఆ తర్వాత వచ్చిన కెప్టెన్ జోస్ బట్లర్(38), జాకబ్ బెథెల్(62)లు ధనాధన్ ఆడడంతో ఇంగ్లండ్ స్కోర్ పరుగులు పెట్టింది. ఆఖర్లో సామ్ కరన్(24 నాటౌట్) రెండు సిక్సర్లు బాదగా పర్యాటక జట్టు 5 వికెట్ల నష్టానికి 218 పరుగులు చేసింది. విండీస్ బౌలర్లలో గుడకేశ్ మోతీ మాత్రమే రెండు వికెట్లతో రాణించాడు.

## పెర్త్ టెస్టుకు గిల్ దూరం.. ఆ ముగ్గరిలో ఒకరికి చాన్స్..?

బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ సన్నద్ధతలో భాగంగా ప్రాక్టీస్ మ్యాచ్ ఆడుతూ గాయపడిన శుభ్‌మన్ గిల్ తొలి టెస్టుకు దూరమయ్యేలా ఉన్నాడు. ఫీల్డింగ్ చేస్తుడంగా బంతి తగిలి అతడి ఎడమ బొటనవేలు విరగడంతో అతడు కోలుకునేందుకు సమయం పట్టనుంది. దాంతో, కెప్టెన్ రోహిత్ శర్మ గౌర్హాజరీలో అతడిని ఓపెనర్‌గా పంపాలనుకున్న మేనేజ్‌మెంట్‌కు పెద్ద షాక్ తగిలింది. గత పర్యటనలో ఆసీస్ బౌలర్లను దీటుగా ఎదుర్కొన్న గిల్ జట్టుకు దూరమవ్వడం పెద్ద లోటే. ఈ నేపథ్యంలో అతడి స్థానంలో మరొకరిని ఆడించేందుకు కోచ్ గౌతం గంభీర్ సిద్ధమవుతున్నాడు. అందుకని నామమాత్రపు టెస్టులో ఆస్ట్రేలియా ఏపై రాణించిన ముగ్గురు కుర్రాళ్లను అక్కడే ఉండాల్సిందిగా బీసీసీఐ ఆదేశించింది.

### ముగ్గురిలో ఒకరు



కంగారూ గడ్డపై 'భారత ఏ' జట్టు తరఫున చెలరేగి ఆడిన కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్, దేవ్‌దత్ పడిక్కల్, సాయి సుదర్శన్‌లను ఆస్ట్రేలియలోనే ఉండిపోవాలని బీసీసీఐ చెప్పింది. దాంతో, గిల్ బదులు వీళ్లలో ఒకరు తుది జట్టులో ఉండే అవకాశం ఉంది. ఒకవేళ అదే జరిగితే త్రిమూర్తుల్లో ఒకరు టెస్టుల్లో అరంగేట్ర చేయం ఖాయం. అయితే.. గిల్ స్థానంలో గైక్వాడ్, పడిక్కల్, సాయిలలో ఒకరికి అవకాశం దక్కుతుందా? లేదా? అనే ఈ విషయమై బీసీసీఐగానీ, కోచ్ గౌతం గంభీర్‌గానీ ఇంకా ఎలాంటి ప్రకటన చేయలేదు.

స్పోర్ట్స్

## కోహ్లీ మరో సెంచరీ కొట్టాలి'.. ఆసీస్ మాజీ పేసర్ కోరిక ఇదేనట..!



2024 -25 : భారత స్టార్ ఆటగాడు విరాట్ కోహ్లీ ఐదోసారి ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్తున్నాడు. ఈమధ్య ఒక్క మ్యాచ్‌లోనూ సెంచరీ కొట్టని విరాట్ కంగారూల గడ్డపై మునపటిలా చెలరేగుతాడా? లేదా? అనే సందేహం ప్రతి ఒక్కరిలో ఉంది. ఒకవేళ కోహ్లీ ఐదు టెస్టుల బోర్డర్ - గవాస్కర్ ట్రోఫీలో విఫలమైతే బహుశా అతడికి ఇదే ఆఖరి పర్యటన అవడం ఖాయం.అందుకని విరాట్ సైతం ఈసారి పట్టుదలగా ఆడాలని గట్టిగానే ప్రయత్నిస్తున్నాడు. చాంపియన్ ప్లేయర్ అయిన అతడిని తక్కువ అంచనా వేయబోమని ఆస్ట్రేలియా ఆటగాళ్లు అంటున్నారు. ఇక మాజీ పేసర్ మిచెల్ జాన్సన్ అయితే కోహ్లీ తమగడ్డపై మరో శతకం కొట్టాలని ఆకాంక్షిస్తున్నాడు'36 ఏండ్ల కోహ్లీకి ఇదే చివరి ఆస్ట్రేలియా పర్యటన అనుకుంటా. ఇక్కడ అతడు చాలా గొప్ప ఇన్నింగ్స్‌లు ఆడాడు. అతడి కెరీర్ సగటు 47.83 కంటే ఆస్ట్రేలియాలో సగటు (54.05) ఎక్కువ. అయితే.. ఈమధ్య అతడి ఫామ్ అత్యుత్తమంగా లేదు. మునపటిలా ఆడాలనే ఒత్తిడి కోహ్లీపై ఉంది. ఒక అభిమానిగా సిరీస్ చూడబోతున్న నేను కోహ్లీ మరొక సెంచరీ కొట్టాలని ఆశిస్తున్నా. అయితే.. పదేండ్ల క్రితం అతడిలో ఉన్న దూకుడు ఇప్పుడు కనిపించడం లేదు. ఒక్క విషయం ఏంటంటే.. అత్యుత్తమ జట్టుతో అత్తుత్తమ ఆట ఆడాలని నేను కోరుకుంటున్నా' అని జాన్సన్ తెలిపాడు.

### 8 సెంచరీలు

ఆస్ట్రేలియా గడ్డపై 25 మ్యాచ్‌లు ఆడిన కోహ్లీ 2,042 పరుగులు సాధించాడు. మిచెల్ జాన్సెస్ సహా, మెక్‌గ్రాత్, బ్రెట్‌లీ, కమిన్స్, స్టార్క్ వంటి పేసర్లను ఉతికేసిన విరాట్ ఏకంగా 8 సెంచరీలు బాదేశాడు. ఇప్పుడు మళ్లీ అదే తరహాలో విరాట్ చెలరేగితే టీమిండియా ఆసీస్ గడ్డపై బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో హ్యాట్రిక్ కొట్టడం ఖాయం.



# పెళ్లి పీటలు ఎక్కబోతున్న కీర్తి సురేశ్.?

దక్షిణాది అగ్ర కథానాయికల్లో ఒకరైన కీర్తి సురేశ్ త్వరలోనే పెళ్లి పీటలు ఎక్కబోతున్నట్లు తెలుస్తుంది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వార్తలు అటు తమిళ మీడియాతో పాటు ఇటు తెలుగులో చక్కర్లు కొడుతున్నాయి. గీతాంజలి సినిమాతో మలయాళంలో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చింది ఈ భామ. ఈ చిత్రం అనంతరం ప్రభు కొడుకు విక్రమ్ ప్రభు నటించిన ఇది ఎన్న మాయం అనే సినిమాతో తమిళ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది. అదే ఇయర్‌లో నేను శైలజా అంటూ తెలుగులో వచ్చి సూపర్ హిట్ అందుకుంది. ఆ తర్వాత రజిని మురుగన్, భైరవ, మహానటి చిత్రాలతో బ్లాక్ బస్టర్‌లు అందుకుంది ఈ భామ. ప్రస్తుతం బాలీవుడ్‌లో వరుణ్ ధావన్‌తో బేబి జాన్ అనే సినిమాలో నటిస్తుంది.ఇదిలావుంటే కీర్తి సురేశ్ త్వరలోనే పెళ్లి పీటలు ఎక్కబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. డిసెంబర్‌లో కీర్తి సురేశ్ పెళ్లి చేసుకోబోతుందని.. అదికూడా ప్రేమ పెళ్లి కాకుండా పెద్దలు కుదిర్చిన పెళ్లి అని తెలుస్తుంది. పెళ్లి కొడుకు కూడా సురేష్ ఫ్యామిలీకి చాలా దగ్గరి బంధువని.. అందుకే కీర్తి ఒకే చేసినట్లు వార్తలు వస్తున్నాయి. ఈ ఏడాది డిసెంబర్ రెండోవారంలో గోవాలో కీర్తి సురేశ్ పెళ్లి జరగబోతున్నట్లు టాక్. కాగా దీనిపై కీర్తి సురేష్ క్లారిటీ ఇవ్వవలసి ఉంది.



# దుమ్మురేపిన పుష్ప 2 ట్రైలర్

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా నటించిన పుష్ప 2 ట్రైలర్ వచ్చేసింది. మొదటి నుంచి ఊహించనట్టే ఈ ట్రైలర్ దుమ్మురేపింది. అబ్బబ్బా.. అల్లు అర్జున్ అరాచకం సామీ.. అంటున్నారు ట్రైలర్ చూసిన ప్రేక్షకులు.. పుష్ప 2 ట్రైలర్ ను పవర్ ప్యాక్డ్ యాక్షన్స్ తో నింపేశాడు దర్శకుడు సుకుమార్. బన్నీ చెప్పే డైలాగ్స్ , యాక్షన్స్ సీన్స్, దేవీ బ్యాగ్రౌండ్ మ్యూజిక్ , ఫహద్ లుక్ అండ్ యాక్షన్ అబ్బో ట్రైలరే ఈ రేంజ్ లో ఉంటే ఇక సినిమా ఏ రేంజ్ లో ఉంటుందో అనిపినించేలా చేసింది. సుకుమార్ దర్శకత్వంలో వచ్చిన పుష్ప సినిమాకు కొనసాగింపుగా పుష్ప 2 రానుంది. తొలి భాగంలో అల్లు అర్జున్ కూలీ నుంచి సిండికేట్ పాట్నర్ గా ఎదిగిన విధానాన్ని చూపించారు ఇక ఇప్పుడు పుష్ప2లో సిండికేట్ కు కింగ్ గా మారిన పుష్ప రాజ్ ను చూపించనున్నారు. పుష్ప 2లో అల్లు అర్జున్తో పాటు రష్మిక మందన్న, ఫహద్ ఫాజిల్ అలాగే ధనంజయ, జగదీష్ ప్రతాప్ భండారి తదితరులు నటించారు. పుష్ప 2 షూటింగ్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ప్రస్తుతం డబ్బింగ్ కార్యక్రమాలు చివరి దశలో ఉన్నాయి.డిసెంబర్ 5న ప్రపంచ వ్యాప్తంగా పుష్ప 2 విడుదల కానుంది. ఈ సినిమాలో ఓ స్పెషల్ సాంగ్ కోసం శ్రీలీలని ఎంపిక చేశారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన పోస్టర్స్, టీజర్స్, సాంగ్స్ అన్ని సినిమా పై హైప్ ను భారీగా పెంచేశాయి. ఇక ఈ సినిమా ఎప్పుడెప్పుడు థియేటర్స్ లో చూద్దామా అని ప్రేక్షకులు ముఖ్యంగా బన్నీ ఆర్మీ వెయ్యి కళ్ళతో ఎదురుచూస్తున్నారు. తాజాగా పుష్ప ట్రైలర్ లాంచ్ ఈవెంట్ ను బీహార్ లోని పాట్నాలో విడుదల చేశారు. భారీగా హాజరైన అభిమానుల మధ్య ఈ ట్రైలర్ ను లాంచ్ చేశారు మూవీ టీమ్. అల్లు అర్జున్ కు నార్త్ లో ఎంత క్రేజ్ ఉందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఇక పుష్ప 2 ట్రైలర్ పై మీరూ ఓ లుక్కేయండి.

# బిగ్ స్క్రీన్ మీద తన అదృష్టాన్ని పరీక్షించుకోనున్న మౌని రాయ్.!

మూవీ ఆడియన్స్‌కు పెద్దగా పరిచయం లేకపోయినా.. బుల్లితెర ప్రేక్షకులకు ఫెమిలియర్ పేరు మౌనీరామ్. హర హర మహాదేవ సీరియస్‌లో సతీ దేవిగా కనిపించిన మౌనీ ఇప్పుడు బిగ్ స్క్రీన్ మీద తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు.మూవీ ఆడియన్స్‌కు పెద్దగా పరిచయం లేకపోయినా.. బుల్లితెర ప్రేక్షకులకు ఫెమిలియర్ పేరు మౌనీరామ్. హర హర మహాదేవ సీరియస్‌లో సతీ దేవిగా కనిపించిన మౌనీ ఇప్పుడు బిగ్ స్క్రీన్ మీద తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు.అప్పటి వరకు హర హర మహాదేవలో సతీదేవిగానే తెలిసిన ఈ బ్యూటీ ఒక్కసారి నెగెటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో కనిపించటంతో సౌత్ ఆడియన్స్ కూడా ఈ బ్యూటీ మీద ఫోకస్ పెట్టారు. బిగ్ స్క్రీన్ మీద బిగ్ హోప్స్ పెట్టుకున్న మౌనీరాయ్ క్యారెక్టర్ రోల్స్ నుంచి ఐటమ్ సాంగ్స్ వరకు ఏ ఛాన్స్ వచ్చినా నో అనకుండా కమిట్ అవుతున్నారు. రీసెంట్‌గా వేద మూవీలో ఈ బ్యూటీ చేసిన స్పెషల్ సాంగ్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది.ప్రజెంట్ బాలీవుడ్‌లో ది వర్జిన్ ట్రీ అనే బోల్డ్ మూవీ చేస్తున్న ఈ బ్యూటీ.. అప్పుడప్పుడు మ్యూజిక్ వీడియోస్‌తోనూ హల్‌చల్ చేస్తున్నారు. అదే సమయంలో తనకు ఈ స్థాయి తీసుకు వచ్చిన బుల్లితెరను కూడా వదిలిపెట్టుకుండా స్మాల్ స్క్రీన్ జర్నీ కూడా కంటిన్యూ చేస్తున్నారు.తాజాగా ఈ బ్యూటీ సోషల్ మీడియా యాక్టివిటీ మీద ఆడియన్స్ ఫోకస్ పెరిగింది. వరుసగా వావ్ అనిపించే రేంజ్ హాట్ ఫోటోస్‌తో ఆన్‌లైన్‌లో రచ్చ చేస్తున్నారు మౌనీ. టూ పీస్ బికినీలో మౌని పిక్స్ చూసిన నెటిజెన్స్ అమ్మడు హీరోయిన్ మెటీరియల్ అంటూ ఫ్రైజ్ చేస్తున్నారు. మరి ఈ ఇమేజ్ మౌనీకి ఎంత వరకు ప్లస్ అవుతుందో చూడాలి.






# ప్రభాస్ 'స్పిరిట్' మూవీపై అప్‌డేట్ ఇచ్చిన సందీప్‌రెడ్డి వంగా

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, యానిమల్ దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా కాంబోలో 'స్పిరిట్' అనే సినిమా తెరకెక్కనున్న విషయం తెలిసిందే. సుమారు రూ. 300 కోట్ల బడ్జెట్‌తో రానున్న ఈ మూవీని టీ సిరీస్, భద్రకాళి పిక్చర్స్ నిర్మించనున్నారు. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటున్న ఈ చిత్రం నుంచి అప్‌డేట్స్ కోసం ప్రభాస్ అభిమానులంతా కళ్ళు కాయలు కాచేలా ఎదురుచూస్తున్నారు. అయితే ఈ మూవీ షూటింగ్‌కు సంబంధించి క్రేజీ అప్‌డేట్‌ను పంచుకున్నాడు దర్శకుడు సందీప్ వంగా.శనివారం ఒక మూవీ ఈవెంట్‌లో రామ్ గోపాల్ వర్మతో పాల్గొన్న దర్శకుడు సందీప్ ఈ వేడుక అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. 'స్పిరిట్' సినిమా గురించి పంచుకున్నాడు. ఈ మూవీ షూటింగ్ త్వరలో స్టార్ట్ అవుతుందని అన్ని వివరాలను త్వరలోనే వెల్లడిస్తానని సందీప్ తెలిపాడు. అయితే ఈ చిత్రంలో కొరియన్ నటుడు డాన్ లీ నటించబోతున్నాడు అని వస్తున్న వార్తలపై సందీప్ స్పందస్తూ.. అన్ని అప్‌డేట్స్ సంక్రాంతికి ఇస్తాను అంటూ చెప్పుకోచ్చాడు. ప్రభాస్ పోలీస్ గెటప్ త్వరలోనే వస్తుంది. అప్పటివరకు వెయిట్ చేయండి అంటూ చెప్పుకోచ్చాడు.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**